# మత్తు మందు కలిపిన నీళ్లు ఇచ్చి విద్యార్థినిపై ఆటో డ్రైవర్ అత్యాచారం

మొదటి పేజి తరువాయి

కాలేజీ నుంచి ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కిన ఓ నర్సింగ్ విద్యార్థినిపై డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. మత్తు మందు కలిపిన నీళ్లు ఇచ్చి, నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఈ దారుణానికి తెగబడ్డాడు. ఓవైపు కోల్ కతా వైద్యురాలి హత్యాచారంపై దేశమంతటా నిరసనలు వ్యక్తం అవుతున్న వేళ ఈ ఘటన చోటుచేసుకోవడంతో మహారాష్ట్రలోని రత్నగిరిలో ఉద్రిక్తత నెలకొంది. ఈ నెల 24న జరిగిన ఈ దారుణం తాజాగా వెలుగులోకి వచ్చింది.

మాటల్లో పెట్టి మత్తు మందిచ్చి...

రత్నగిరిలో ఓ నర్సింగ్ విద్యార్థిని కాలేజీ నుంచి ఇంటికి బయలుదేరింది. అటుగా వచ్చిన ఆటోలో ఎక్కింది. ఒక్కతే ప్రయాణిస్తుండడంతో ఆటో డ్రైవర్ మంచిగా మాటలు కలిపాడు. తాగడానికి నీళ్లు ఇచ్చాడు. అయితే, అందులో అప్పటికే మత్తు మందు కలిపాడు. దాహంగా ఉండడంతో ఈ విషయం గుర్తించని విద్యార్థిని ఆ నీళ్లను తాగింది. కాసేపటికే స్పృహ తప్పింది. ఆ తర్వాత ఆటోను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన డ్రైవర్.. ఆమెపై అత్యాచారం చేశాడు. తర్వాత గాయాలపాలైన యువతిని అక్కడే వదిలేసి పరారయ్యాడు. అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాలిని గమనించిన స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. స్పృహలోకి వచ్చిన తర్వాత తనపై అఘాయిత్యం జరిగిందని గుర్తించిన విద్యార్థిని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. వారితో కలిసి పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డ ఆటో డ్రైవర్ ను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాధితురాలి కుటుంబంతో పాటు డాక్టర్లు, నర్సులు, నర్సింగ్ కాలేజీ స్టూడెంట్లు ఆందోళన చేపట్టారు.

# కూల్చివేతల ఖర్చు మొత్తం మీదే.. అక్రమ నిర్మాణదారులకు హైడ్రా స్పష్టీకరణ

హైదరాబాద్ : హైదరాబాద్ లోని చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రజల అభిమానం చూరగొన్న హైడ్రా.. తాజాగా అక్రమ నిర్మాణదారులకు మరో షాక్ ఇచ్చింది. కూల్చివేతలకు అయ్యే ఖర్చు మొత్తం వారే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కూల్చివేతలకు సంబంధించి బుల్డోజర్లు, వాటికి ఇంధనం, ఆపరేటర్ కు వేతనం, కూల్చివేతల తర్వాత పోగవుతున్న వ్యర్థాల తరలింపు.. వీటికయ్యే ఖర్చు మొత్తం అక్రమ నిర్మాణదారుల నుంచే వసూలు చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తేల్చిచెప్పారు. ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఆర్ఆర్ చట్టం కింద ఈ మొత్తం వ్యయాన్ని నిర్మాణదారుల దగ్గరే వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు.

వ్యర్థాల తరలింపునకు రూ.కోట్లలో ఖర్చు?

హైడ్రా ఇప్పటి వరకు సిటీలోని 18 ప్రాంతాల్లో 166 అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. ఇందులో పలు భారీ కట్టడాలు కూడా ఉండడంతో నిర్మాణ వ్యర్థాలు పెద్ద ఎత్తున పోగయ్యాయి. ఆక్రమణలు తొలగించడంతో పాటు చెరువులను పూర్వ స్థితిలోకి తీసుకురావడానికి తవ్వకాలు జరపాల్సి ఉంటుందని, భవిష్యత్తులో మళ్లీ కబ్జాలు జరగకుండా వాటి చుట్టూ ఫెన్సింగ్ వేయాల్సి ఉంటుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. వ్యర్థాల తరలింపుతో పాటు ఈ ఏర్పాట్లకు రూ.కోట్లలో ఖర్చవుతుందని ఆయన వివరించారు. అయితే, హైడ్రా వద్ద ప్రస్తుతం నిధులు ఆ స్థాయిలో లేవని ఆయన వివరించారు. ఇప్పటి వరకు జరిపించిన కూల్చివేతలకు ఇచ్చిన కాంట్రాక్టులోనే శిథిలాల తొలగింపును కూడా చేర్చామని తెలిపారు.

# మహిళల టీ20 ప్రపంచకప్... భారత జట్టు ప్రకటన!

మొదటి పేజి తరువాయి

టీ20 ప్రపంచకప్-2024కు బీసీసీఐ తాజాగా భారత జట్టును ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలో టీమిండియా ఈ మెగా ఈవెంట్‌లో బరిలోకి దిగనుంది. ఈ జట్టుకు వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధానను ఎంపిక చేసింది బోర్డు. షఫాలీ వర్మ, దయాళన్ హేమలత, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రిచా ఘోష్‌లతో భారత బ్యాటింగ్ లైనప్ బలంగా ఉంది. రేణుకా సింగ్, పూజా వస్త్రాకర్, దీప్తి శర్మ, రాధా యాదవ్, ఆశా శోభనా, సజన సజీవన్‌లతో బౌలింగ్ విభాగం కూడా స్ట్రాంగ్‌గానే కనిపిస్తోంది. అటు హర్మన్‌ప్రీత్, సజన, శోభనా, దీప్తిలాంటి ఆల్‌రౌండర్లను టీమిండియా కలిగి ఉంది. భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్, దయాళన్ హేమలత, ఆశా శోభన , రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, సజన సజీవన్.

ట్రావెలింగ్ రిజర్వ్‌లు: ఉమా చెత్రీ (వికెట్ కీపర్), తనూజా కన్వర్, సైమా ఠాకోర్.

నాన్ ట్రావెలింగ్ రిజర్వ్‌లు: రాఘ్వీ బిస్త్, ప్రియా మిశ్రా

కాగా, ఈ తొమ్మిదో ఎడిషన్ టోర్నమెంట్ అక్టోబర్ 3 నుండి 20 వరకు యూఏఈలోని దుబాయ్, షార్జా వేదికల్లో జరగనుంది. గ్రూప్-ఏలో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు ఉన్నాయి. ఇక చివరి ఎడిషన్ టీ20 వరల్డ్ కప్‌లో కేప్‌టౌన్‌లో జరిగిన సెమీఫైనల్‌లో భారత్ 5 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.

# యుద్ధరంగంగా మారిన కోల్‌కతా రోడ్లు.. విద్యార్థులపై వాటర్ కేనన్లు, టియర్ గ్యాస్

మొదటి పేజి తరువాయి

హత్య ఘటనకు నిరసనగా 'నబన్నా అభియాన్' పేరుతో విద్యార్థులు మంగళవారంనాడు రోడ్లెక్కారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలనే డిమాండ్లతో విద్యార్థి సంఘం 'పశ్చిమబంగా ఛాత్రో సమాజ్' చేపట్టిన నిరసన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. విద్యార్థులకు, పోలీసులకు మధ్య తలెత్తిన ఘర్షణలతో కోల్‌కతా రోడ్లు యుద్ధరంగంగా మారారు. హౌరా బ్రిడ్జి నుంచి ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ కేనన్లు, బాష్పవాయువు ప్రయోగించారు. రాష్ట్ర సచివాలయం నబన్నా వరకూ విద్యార్థులు చేపట్టిన ర్యాలీని రోడ్లపైనే పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఆందోళనలు నిర్వహించేందుకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకుంటూ టియర్ గ్యాస్, జల ఫిరంగులను ప్రయోగించారు. కాగా, ర్యాలీలతో అశాంతిని రెచ్చగొట్టేందుకు కుట్ర జరుగుతోందంటూ అధికార తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. నిరసన ప్రదర్శన నేపథ్యలో కోల్‌కతా పోలీస్ జ్యురిష్‌డిక్షన్‌లో 25 మంది ఐపీఎస్ అధికారులతో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. రాష్ట్ర సెక్రటరీకి దారితీసే మార్గాల్లో 30 మంది ఐపీఎస్ అధికారులతో భద్రతను కట్టుదిట్టం చేశారు. నిరసన ర్యాలీలు చట్టవిరుద్ధమంటూ జిల్లా యంత్రాగం ప్రకటించినప్పటికీ 'నబన్నా అభియాన్' ర్యాలీతో ముందుకు వెళ్లాలని పశ్చిమబంగా ఛాత్ర సమాజ్ నిర్ణయించింది. రెండు ప్రధాన ర్యాలీలను ప్లాన్ చేసింది. సెంట్రల్ కోల్‌కటాలోని కాలేజ్ స్క్వేర్ నుంచి ఒక ర్యాలీ, హౌరాలోని సాంత్రగచ్చి నుంచి మరో ర్యాలీలి తలపెట్టింది. దీంతో హౌరాలో 2,000 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. నలుగురు ఏడీజీలు, 13 మంది డీఐజీలు, 15 మంది ఎస్పీ ర్యాంక్ అధికారులు పర్యవేక్షణలో ఈ ఏర్పాట్లు చేశారు. నాలుగు వాటర్ కేనన్ ట్రక్కులను కూడా అందుబాటులో ఉంచారు. ఉదయం నుంచి పోలీసులు చేపట్టిన భద్రతా చర్యలతో కోల్‌కతా, హౌరాలో వాహనాల రాకపోకపోకలపై తీవ్ర ప్రభావం పడింది.

# సీఎం చంద్రబాబుతో నీతిఆయోగ్ ప్రతినిధుల భేటీ.. విజన్ డాక్యుమెంట్‌పై చర్చ

మొదటి పేజి తరువాయి



వికసిత్ ఏపీ -2047 రూపకల్పనపై చర్చించారు. 2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని నీతి ఆయోగ్ ప్రతినిధులకు సీఎం స్పష్టం చేశారు. అందుకే ఏపీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మాక్రో టు మైక్రో విధానం అవలంబించేలా చర్యలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. వచ్చే ఐదేళ్లకు జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని హై వాల్యూ అగ్రీ ప్రాసెసింగ్ హబ్‌గా రూపొందించడంతోపాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు చెప్పారు. దేశ తూర్పుతీరానికి ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలు, పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా ఏపీని తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వివిధ నగరాలను గ్రోత్‌సెంటర్లుగా మారుస్తామని, అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల అభివృద్ధిపై దృష్టిపెట్టేలా ప్రణాళికలను సీఎం వివరించారు. డిజిటల్ గవర్నెన్స్, ఆర్థికాభివృద్ధికి ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# చిత్తూరుపై చంద్రబాబు మార్క్.. ఈ ఇద్దరు రెడ్లకు చుక్కలు!

మొదటి పేజి తరువాయి




అది కూడా చంద్రబాబు తన సొంత జిల్లా చిత్తూరుపైనే లెక్కలు వేసుకుని ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో వైసీపీకి చెందిన ఇద్దరు కీలక నేతలు.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు పరోక్షంగా చెక్ పెడుతున్నారు. వీరిద్దరే.. చంద్ర బాబును కుప్పంలో ఓడిస్తామని.. ఆయనకు చుక్కలు చూపిస్తామని శపథాలు చేశారు. అయితే.. అలాంటిదేమీ జరగలేదు. కానీ, ఇప్పు డు వారే చుక్కలు చూసే పనిలో పడ్డారు. దీనికి కారణం.. చంద్రబాబు మార్కు వ్యూహాత్మక నిర్ణయాలు ఇక్కడ జరుగుతున్నా యి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, తిరుచానూరు, చంద్రగిరి, చిత్తూరు నగరం, పలమనేరు, మదనపల్లె, పీలేరు, కాణిపాకం, బంగారుపాళ్యం, తవణంపల్లె ప్రాంతాలను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరెడ్డిలు పంచుకు న్నారు. దీంతో వారి బినామీల ద్వారా.. ఇక్కడ రియల్ ఎస్టేట్ వెంచర్లు వేయించారు. అంతేకాదు.. ఈ వ్యాపారంలోకి మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులను కూడా చేర్చుకుని.. --మళ్లీ వచ్చేది మన సర్కారే%--% అంటూ వారిని నమ్మబలికి భారీగా పెట్టుబడులు పెట్టించారు. దీంతో అంతా నిజమే అనుకున్న వారు కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి వెంచర్లు వేశారు. వీటిలో కొన్ని అసైన్డ్, అటవీ భూములు కూడా ఉన్నాయన్నది తాజా సర్కారు తేల్చిన లెక్క. ఆయా వెంచర్లు ఇంకా పూర్తిగా నిర్మాణాలకు నోచు కోలేదు. ఎందుకంటే.. ఇదంతా ఎన్నికలకు కేవలం ఆరు మాసాల ముందు మాత్రమే జరిగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం మార్కులు వేసి.. అమ్మకాలకు రెడీ చేశారు. ముందస్తు విక్రయాలు చేపట్టి.. మధ్యతరగతి జీవుల నుంచి సొమ్ములు సేకరించే ప్లాన్ వేశారు.

కానీ, పార్టీ ఎన్నికల్లో ఓడిపోయింది. దీంతో కూటమి సర్కారు పగ్గాలు చేపట్టాక.. అక్రమ లేఅవుట్లను అంతమొందించే పనికి శ్రీకారం చుట్టింది. దీంతో పంచాయితీలు, మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే వేసిన ఈ లేఔట్లు వేశారు. వీటిని గుర్తించిన ప్రభుత్వం వెంచర్లలో %--%ఈ భూమి మాది%--% అంటూ సర్కారు బోర్డులు పెట్టింది. అంతేకాదు.. వీటిని కొనేవారు జాగ్రత్త పడాలని కూడా హెచ్చరించింది.

ఈ పరిణామంతో ఇప్పుడు పెద్దిరెడ్డి, చెవిరెడ్డి తర్జన భర్జన పడుతున్నారు. తమ బినామీలు కేసుల్లో ఇరుక్కుంటే.. తమ లోపాలు బయట పడతాయని భావిస్తున్నారు. మొత్తానికి చంద్రబాబు ఇచ్చిన షాక్‌తో ఇద్దరు రెడ్లు.. తల్లడిల్లుతుండడం గమనార్హం.

# కవితకు బెయిల్.. బీఆర్ఎస్ లో జోష్..ఇకపై రంగంలోకి కేసీఆర్!

మొదటి పేజి తరువాయి




కవిత అరెస్టుతో పార్టీ శ్రేణుల్లో అభద్రత భావం పెరిగి చాలామంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్, బిజెపిలలో చేరారు. మార్చి నెల నుంచి ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అరెస్టు అయిన కవిత ఈడి, సిబిఐ కేసులలో చిక్కుకొని ఇంతకాలం తీహార్ జైల్లో నరకం అనుభవించారు.

కవిత అరెస్ట్ తో కుదేలైన బీఆర్ఎస్

ఇక తాజాగా మంగళవారం కవితకు బెయిల్ రావడంతో బిఆర్ఎస్ పార్టీకి జవసత్వాలు వచ్చినట్టయ్యింది. ఎమ్మెల్సీ కవిత అరెస్టు తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. కవిత అరెస్టు తర్వాత జరిగిన లోక్సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పరువు పోగొట్టుకుంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం లో కవిత ఉండటమే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పార్టీకి పెద్ద మైనస్ గా మారింది.

కవిత బయటకు వచ్చాకే కేసీఆర్ అసలు రాజకీయం

ఈ క్రమంలో కేసీఆర్ కూడా పెద్దగా ప్రజల్లోకి రావడానికి ఆసక్తి చూపించలేదు. అడపాదడపా బయటకు వచ్చి కొన్ని సమస్యల పైన ప్రభుత్వాన్ని ప్రశ్నించారే తప్ప ప్రజాక్షేత్రంలో తిరిగి ప్రజల మద్దతు కోసం కూడా ప్రయత్నించలేదు. పార్టీ నుండి బయటకు వెళ్లే వాళ్లను ఆపనూ లేదు. కవిత బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత కేసీఆర్ అసలు రాజకీయం మొదలు పెడతారని చర్చ జరిగింది.

సమరానికి సిద్ధంగా కేసీఆర్

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని టార్గెట్ చేయాలని భావించిన కేసీఆర్ ఇప్పుడు రంగంలోకి దిగుతారని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. బిడ్డ జైలులో ఉంటే తన గుండెల్లో అగ్నిపర్వతం బద్దలవుతోందని అయినా ఓపికగా ఎదురుచూస్తున్నానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పైన, దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ పైన సమర శంఖాన్ని పూరిస్తారని భావిస్తున్నారు.

**పార్టీ శ్రేణుల్లో జోష్**

ఆరు నెలల 11 రోజులు తీహార్ జైల్లో ఉన్న కవిత మొత్తం 153 రోజులు జైలు జీవితాన్ని అనుభవించి బెయిల్ పైన బయటకు వస్తున్నారు. ఇక కవిత రాక కెసిఆర్ కు, బిఆర్ఎస్ పార్టీకి బిగ్ రిలీఫ్. మళ్లీ కవిత ఎంట్రీ తో కేసీఆర్ తన రాజకీయ చతురతకు పదును పెడతారని పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం కనిపిస్తుంది.

# రేవంత్ అర్జునుడా? అభిమన్యుడా?

మొదటి పేజి తరువాయి

సరైన జాగ్రత్తలు తీసుకోకుండా చేతిలో ఉన్న కర్రతో నో.. రాయితోనో దాన్ని టార్గెట్ చేస్తే.. తొలుత ఇబ్బందికి గురయ్యేది.. తేనెతుట్టను టార్గెట్ చేసినోడే. ఈ చిన్న విష యాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిస్ అయ్యారా? అన్నదిప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రేవంత్ కు ముందు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేసీఆర్ ను తీసుకుంటే.. ఆయన పదేళ్ల పాలనలోనూ.. దానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలోని ఎంతో మంది ముఖ్యమంత్రులు తొందరపడని ఒక అంశం మీద రేవంత్ దూసుకెళ్లిపోవటం.. బుల్డోజర్ల తరహాలో వ్యవహరిస్తున్న హైడ్రా వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది. అక్రమార్కుల అక్రమాల విషయంలో వేలు పెట్టటాన్ని ఎవరూ తప్పు పట్టరు. ఎందుకుంటే.. ఎవరో ఒకరు ఎక్కడో ఒక దగ్గర కల్పించుకోవాల్సిందే. కానీ.. దానికి అవసరమైన ఆయుధాల్ని సిద్ధం చేసుకొనే రేవంత్ హైడ్రాను రంగంలోకి దించారా? అన్నది అసలు ప్రశ్న. చెరువుల్ని కాపాడటమే తమ ధ్యేయంగా.. చెరువు ఆయుకట్టలను సంరక్షించటమే లక్ష్యంగా హైడ్రా అనే వ్యవస్థను తెర మీదకు తీసుకొచ్చారు. అంతవరకు బాగానే ఉన్నా.. అక్రమ కట్టడాల్ని నిర్ధిరించటం.. ఆ వెంటనే కొట్టేయటం లాంటి అంశాల్లో న్యాయపరమైన చర్యల్ని సైతం హైడ్రానే తీసుకోవటం.. వెనుకా ముందు చూసుకోకుండా విరుచుకుపడటం ఇప్పటివరకు చూస్తున్నాం. ఇక్కడే పెద్ద తలనొప్పి ఉంది. చెరువుల ఎఫ్ టీఎల్.. బఫర్ జోన్ లకు సంబంధించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని అనుమతి లేని నిర్మాణాలను కూల్చేస్తున్న హైడ్రా.. కొన్ని వ్యవస్థలు (అది హెచ్ ఎండీఏ కావొచ్చు జీహెచ్ఎంసీ కావొచ్చు) అనుమతులు ఇచ్చిన తర్వాత నిర్మించిన వాటిపైనా విరుచుకుపడటం ప్రశ్నగా మారింది. ఒకరు చేసిన తప్పునకు వేరే వారు ఎందుకు బలి కావాలి? అన్నది ఇక్కడ ప్రాథమిక ప్రశ్న. ఒక వ్యవస్థకు చెందిన ఒక విభాగం ఇచ్చిన అధికారిక అనుమతుల్ని అసరాగా చేసుకొని నిర్మాణం చేసినప్పుడు.. ఇప్పుడు అదే వ్యవస్థకు చెందిన మరో విభాగం వచ్చి మీరు చేసింది తప్పు అంటూ.. కూల్చేసేందుకు అవసరమైన తీర్పును ఇన్ స్టెంట్ గా ఇచ్చేయటంపై అభ్యంతరం వ్యక్తమవుతోంది. సంపన్నులైనా.. సామాన్యులైనా ఒకే తీరును ప్రదర్శిస్తామని చెబుతున్న హైడ్రాను నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచిత్రమైన పరిస్థితుల్లో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఆయన తీసుకొచ్చిన హైడ్రాను కురుక్షేత్ర యుద్ధంగా పేర్కొంటూ.. అందులో పోరాటం చేస్తున్న రేవంత్ ను కొందరు అర్జునుడిగా పోలుస్తుంటే.. మరికొందరు అభిమన్యుడిగా వ్యవహరిస్తున్నారు. కురుక్షేత్రంలో పద్మ వ్యూహాన్ని ఛేధించే శక్తి ఉన్న ఈ ఇద్దరిలో.. అభిమన్యుడికి వెళ్లటం వరకు తెలుసు. తిరిగి రావటం తెలీదు. అదే సమయంలో అర్జునుడికి రెండు తెలిసినా.. వెళ్లి వచ్చే వరకు వెళ్లరు. ఇక్కడ రేవంత్ వెళ్లటం వరకైతే వెళ్లిపోయారు. ఆ తర్వాతేమిటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఇదే అంశాన్ని సీపీఎం నారాయణ తనదైన శైలిలో చెబుతూ.. హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పులిస్వారీ మొదలు చేశారని..

దాన్ని కొనసాగిస్తారో.. లేదన్నది ఆయనపైనే ఉంటుందని చెబుతున్నారు. స్వారీ ఆపకుంటే పులికి ఆహారం కావాల్సి ఉంటుందని.. కొనసాగింపు అంత తేలికైనది కాదన్న వాదనను వినిపిస్తున్నారు. సమాజంలో అత్యంత బలవంతులతో యుద్ధానికి దిగే విషయంలో వెనుకా ముందు ఆడకుండా నిర్ణయం తీసుకోవటం వరకు సరే. కానీ.. అలా తీసుకునే ముందు న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా అవసరమైన ప్లానింగ్ ఎంతమేర ఉందన్న దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే రేవంత్ పై కొత్త సందేహాలు వ్యక్తం చేసేలా మారాయి. ఆ భావనే ఆయన్ను కొందరు అభిమన్యుడిలా పోలుస్తున్నారు. మరికొందరు మాత్రం ఆయన్ను అర్జునుడిగా పోలుస్తూ..వీరతాళ్లు వేస్తున్నాయి. ఇప్పుడేం జరుగుతుందన్నది కాలమే డిసైడ్ చేస్తుందని చెప్పక తప్పదు.

# కొనసాగుతున్న కాళేశ్వరం కమిషన్ విచారణ

మొదటి పేజి తరువాయి

మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు కారణం రాఫ్ట్ కింద పలు సమస్యల వల్ల జరిగింది అన్నట్లు మిషన్ ముందు ఇంజనీర్లు చెప్పారు. సికెండ్ ఫైల్స్, అలాట్మెంట్ డివియేషన్ వల్ల సమస్య వచ్చింది అన్నట్లు ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. డిజైన్ల అప్రూవల్ తర్వాత అన్నారం గ్యారేజీ మోడిఫికేషన్ జరిగిందని కమిషన్‌ముందు ఇంజనీర్ ఒప్పుకున్నారు.అయితే రామగుండం ఈసీ లేఖపై మాత్రం కమిషన్ ముందు ఇంజనీర్ దయాకర్ రెడ్డి స్పష్టత లేని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. హై పవర్ కమిటీలో సీడీఓ అధికారులు సభ్యులుగా ఉన్నారు అని ఇంజనీర్లు ఒప్పుకున్నారు. డిజైన్లు తయారు చేసే ముందు సైట్ విజిట్ ఖచ్చితంగా చేయనక్కర్లేదు అని కమిషన్ ముందు వారు చెప్పారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్‌కు అధికారులు చెప్పారు. అయితే మేడిగడ్డ లొకేషన్ మారలేదని తాజా మాజీ ఇంజనీర్లు.. కమిషన్ ముందు స్పష్టం చేశారు. సీడీఓ - ఎల్అండ్‌టీ వేరువేరుగా డిజైన్లు తయారుచేసి ఫైనల్ అప్రూవల్‌కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు వెల్లడించారు. మరోవైపు మాజీ జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ వి ప్రకాష్ బీఆర్కే భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 37 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. రఘు, వేధిర్ శ్రీరామ్ సీడబ్ల్యూసీ అంశాలను వక్రీకరించారని తెలిపారు. తాను కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేశానన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం సాధ్యం కాదు అని వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. తుమ్మడిహెట్టిపై కాగ్ ఆక్షేపాలను కమిషన్‌కు తెలియజేసినట్లు చెప్పారు. అఫిడవిట్ పరిశీలన తరువాత మళ్ళీ పిలుస్తామని కమిషన్ అన్నదన్నారు. నిజమైన దోషులకు శిక్ష పడాలి అనేదే తమ ఉద్దేశమని వి.ప్రకాష్ పేర్కొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సమీక్ష.. నిర్వాహకులకు మంత్రి పొన్నం కీలక హెచ్చరిక



హైదరాబాద్ : జంట నగరాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై నిర్వాహకులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని గణేష్ ఉత్సవ ఏర్పాట్లపై ఆరా తీయాలని అధికారులను ఆదేశించారు. మండపాల వద్ద ఏర్పాట్లతో పాటు ప్రజలు తీసుకుంటున్న చర్యలపైనా దృష్టి పెట్టాలని అన్నారు. గతంలో రంజాన్, మొహర్రం, బోనాలు విజవంతంగా జరుపుకున్నాం.. ఇప్పుడు 11 రోజుల పాటు జరిగే గణేష్ ఉత్సవాలు కూడా ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో ఏదైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్, బాలాపూర్ ఉత్సవ కమిటీలకు అన్ని రకాలుగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ 11 రోజుల పాటు జీహెచ్ఎంసీ, పోలీస్, విద్యుత్, ఫైర్, రవాణా శాఖ, మెట్రో ఇతర విభాగాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తుందని చెప్పారు. మెట్రో వేళలు సైతం పొడిగిస్తారని అన్నారు. రోడ్లపై మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రేన్‌లకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనంలోనూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. 40 సంవత్సరాలుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతున్నాయి.. ఈసారి మరింత ఘనంగా జరుపుకోవాలని సూచించారు.

# సీఎం సొంత జిల్లాలో స్కామ్, రంగంలోకి దిగిన సీఐడీ, విజయవాడలో ఫైల్స్ ఉన్నాయా ?

మొదటి పేజి తరువాయి



ఇదే సమయంలో రంగంలోకి దిగిన సీఐడీ అధికారులు ఇసుక స్కామ్ వ్యవహారంలో దర్యాప్తు వేగవంతం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులోనే ఇసుక స్కామ్ వ్యవహారంపై సీఐడీ అధికారులు దృష్టి సారించారు. సబ్ కలెక్టర్ ఆఫీసులోకి సీఐడీ చీఫ్ ఎంట్రీ, సీన్ రీ కనస్ట్రక్షన్, రాత్రి ఏం జరిగింది చెప్పండి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 32 మండలాల్లో ఇసుకను విక్రయించడానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 2022 డిసెంబర్ నుండి 2023 ఆగస్టు వరకు జేపీ వెంచర్స్ లిమిటెడ్ సంస్థకి, ఆ తర్వాత ప్రతిమా ఇన్ ఫ్రా సంస్థలకి చిత్తూరు జిల్లాలో ఇసుక విక్రయించడానికి అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అయితే 2024 సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో ఇసుకను విక్రయించడానికి అప్పటి జగన్ ప్రభుత్వం ఏ సంస్థకు అనుమతులు ఇవ్వలేదని రికార్డులు చెబుతున్నాయని సీఐడీ అధికారులు అంటున్నారు. 2024లో కూడా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లక్షల టన్నుల ఇసుకను బయటకు తీసి విక్రయించారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయంపై నివేదిక ఇవ్వాలని సీఐడీ అధికారులు చిత్తూరు జిల్లా గనుల శాఖ అధికారులకు సూచించారు. అయితే రికార్డులు మొత్తం విజయవాడలోని గనుల శాఖ ప్రధాన కార్యాలయంలో ఉన్నాయని, సంబందిత పత్రాలు కూడా అక్కడే ఉన్నాయని, నివేదిక సమర్పించడానికి సమయం కావాలని చిత్తూరు జిల్లా గనుల శాఖ అధికారులు సీఐడీ అధికారులకు మనవి చేశారని తెలిసింది.

కలలో కూడా అనుకోలేదు అడ్డంగా బుక్కైపోతాడని, వైసీపీ ఎమ్మెల్సీ వీడియో నిజమేనా ?

ఆన్ లైన్ లోనే ఎక్కువ శాతం ఇసుక విక్రయించామని ఇంతకాలం పదే పదే గొప్పలు చెప్పుకున్న గత వైసీపీ ప్రభుత్వం నాయకులు ఇప్పుడు అదే ఇసుక విక్రయాల గురించి ఆన్ లైన్ లో సమాచారం పెట్టలేదా అని ప్రజలకి అనుమానం వస్తోంది. చిత్తూరు జిల్లా గనుల శాఖలో జరిగిన అక్రమాలపై సీఐడీ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారని, మొత్తం సమాచారం బయటకు లాగుతున్నారని సమాచారం. గత వైసీపీ ప్రభుత్వంలో తూతూ మంత్రంగా అనుమతులు తీసుకున్న జేపీ వెంచర్స్ ప్రతిమా ఇన్ ఫ్రా సంస్థలు అక్రమంగా ఇసుకను విక్రయించి భారీ మొత్తంలో సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేవ్ సీఐడీ అధికారులు పూర్తి సమాచారం బయటకు లాగుతున్నారు. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో ఎంత మొత్తంలో ఇసుక విక్రయించారు అని సీఐడీ అధికారులు ఆరా తీస్తున్నారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక



## జాతీయ అవార్డు అందుకున్న దగ్గడ్ ప్రేమ్





విజయవాడ(గౌతమ్ న్యూస్): విజయవాడ అమరావతి నడిబొడ్డున హనుమంతురామా పౌర గ్రంధాలయంలో మదర్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ మల్లాది ప్రసాదరావు వారి ఆధ్వర్యంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక, సేవా కార్యక్రమంలు చేసిన వారిని గుర్తించి నాలుగైదు రాష్ట్రాలు వారికి అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా రాయదుర్గం గ్రామాలో అతి చిన్న వయసులో ఏనో గొప్ప కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శనంగా నీళ్లస్తున్న దగ్గడ్ ప్రేమ్ కి ప్రఖ్యాత డా. ఏపీజే . అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా దగ్గడ్ ప్రేమ్ మాట్లాడుతూ మా సేవలను గుర్తించి ఒక పవిత్రమైన రోజుగా భావించే మదర్ థెరీసా పుట్టినరోజు నా మదర్ సర్వీస్ సొసైటీ రెండవ వార్షికోత్సవ జరుపుకోవడం ఒక మహాత్రమైన కార్యక్రమాన్ని చేసి అందులో మమ్మల్ని కూడా భాగస్వామినీ చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది అనీ తెలియచేసారు . ఈ అవార్డు ఇచ్చిన మదర్ సర్వీస్ సొసైటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు, భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమంలు చేపడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ సిటీ ఎమ్మెల్యేలు, సినీ ఆర్టిస్టులు, నేషనల్ ఎన్జీవో ప్రతినిధులు, టీవీ ఆర్టిస్టులు, రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతినిధులు సింగర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ ఆత్కూర్ తాండాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




పెద్దెముల్(గౌతమ్ న్యూస్): మండల్ లోని ఎంపీపీఎస్ ఆత్కూర్ తాండ పాఠశాలలో మంగళవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణులు, గోపికల వేషంలో విద్యార్థుల అలరించారు. విద్యార్థులు కోలాటం ఆట ఆడి మురిపించారు. కార్యక్రమంలో భాగంగా ఉట్టి కొట్టె కార్యక్రమం నిర్వహించి ఈ కార్యక్రమంను. ముగించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, ఉపాధ్యాయురాలు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ స్వాహా పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన

### అధికారులు, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధుల పై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ స్వాహా చేసిన 18 హాస్పిటల్ పై విచారణ జరిపి, కఠినంగా శిక్షించాలని కోరుతూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్లో నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ స్వాహా చేసిన అధికారులు కొన్ని హాస్పిటల్ లు మరియు టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఆపదలో ఉండే నిరుపేదలకు ఉపయోగపడేదిగా ఉండే సీఎం రిలీఫ్ ఫండ్ ను అక్రమంగా ఫోర్జరీ దొంగ సర్టిఫికెట్ల ద్వారా స్వాహా చేసిన అధికారుల మరియు కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ ల మాజీ ఎమ్మెల్యే వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేసి సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని అన్నారు పేదలకు ఆపరేషన్ మరియు ఇతర జబ్బులకు అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ను అక్రమంగా స్వాహా చేయడం సిగ్గుచేటు అన్నారు. గత బి.ఆర్.ఎస్ పాలనలో ఇవన్నీ జరిగినట్టు వార్తలు వస్తున్నాయని వీటన్నిటిమీద సమగ్ర విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నందున అతనిని కూడా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలన్నారు మరియు ఏవైతే హాస్పటల్ మరియు కొంతమంది అధికారులు ఈ స్కామ్ లో ఉన్నవారు అందర్నీ సమగ్ర విచారణ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రవణ్, మాలోతు రవీందర్, చిదిరాల జ్ఞానేశ్వర్, మంద శంకర్, నక్క నాగార్జున, కొండమీది రవి, తండా శ్రీనాథ్, జూలకంటి వేణు, బద్రు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాన కాలంలో ఎండల భగభగ!!

### ఉష్ణోగ్రతలు పెరిగి వనపర్తిలో భారీ వర్షం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): గత కొన్ని రోజుల నుంచి రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఎండల తీవ్రత అధికం కావడంతో ప్రజలు ఈ వర్షాకాలంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదు కావడంతో ప్రజలు తట్టుకోలేక తరలిపోతున్నారు, ఎండా కాలాని తలపించే విధంగా వర్షాకాలం కనిపిస్తుందని ప్రజలు గత కొన్ని రోజుల నుంచి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు, మంగళవారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో వనపర్తి జిల్లా కేంద్రంలో కొన్ని నిమిషాలలో కూసిన భారీ వర్షం మూలంగా రోడ్లు వెంట వర్షపు నీరు ప్రవహించింది, దీంతో వాతావరణం చల్లబడింది,రాష్ట్రంలో ఇటీవల వర్షపాతం నమోదు ఎక్కడో ఒకచోట అధికంగా ఉన్నప్పటికీ మరికొన్ని చోట్ల అత్యంత స్వల్పంగా వర్షపాతం నమోదయింది, రాష్ట్రంలో అనుకున్న మేర వర్షాలు కురువకపోయినా ఎగువ రాష్ట్రం అయినా కర్ణాటకలో కురిసిన భారీ వర్షాల దిగువకు నీటిని విడుదల చేయడం వల్ల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు నిండుకొని కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతూ శ్రీశైలం డ్యాంకు భారీ ఎత్తున వర్షం నీరు వచ్చి చేరింది, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వనపర్తి జిల్లాలో



వర్షపాత నమోదు తక్కువగా ఉంది, ప్రాంతాల కంటే ఈ జిల్లాలో వర్షపాతం ఆశించిన మేర కురవలేదు, వర్షాకాలంలో ఎండాకాలం తలపించే విధంగా ఎండలు దంచి కొట్టడంతో ప్రజలకు ఈ వర్షం కొంత ఊరట కలిగించింది, వానకాలం మరి కొన్ని రోజుల్లో పూర్తి అవుతూ చలికాలంలోకి ప్రజలు అడుగు పెడుతున్నారు, వర్షాకాలంలో వర్షాలపై ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు ఈసారి కొంత ఇబ్బంది పడక తప్పదు, కేవలం మరి కొన్ని రోజుల్లో యాసంగి సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎగువన కురిసిన వర్షాల వల్ల ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టుల కింద వ్యవసాయ భూములకు ఈసారి యాసంగి పట్టకు సాగునీటి కొరతలేదు, అందుకే రాష్ట్ర రైతాంగం వానాకాలం పంటపై ఆశలు పెట్టుకోకుండా మరి కొన్ని రోజుల్లో యాసంగి సీజన్ వ్యవసాయానికి సిద్ధమవుతున్నారు,

# పక్కాగా పశు గణాంక వివరాలు

## రాష్ట్రవ్యాప్తంగా పశుగణాంక వివరాలకు ఏర్పాట్లు!!

## సెప్టెంబర్ 1 నుంచి గణాంక వివరాల సేకరణ!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పశుసంవర్తక శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పశువు గణాంక వివరాల సేకరణ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది, వచ్చేనెల సెప్టెంబర్ ఒకటి రజిని తెలంగాణ రాష్ట్రంలో పశు గణాంక వివరాలను చేపడుతున్నారు, 2018-19 సంవత్సరంలో చేపట్టిన 20వ పశుగణాంక వివరాల



తర్వాత మళ్లీ తిరిగి 2024 సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పశుసంవర్ధక శాఖ సిద్ధమైంది, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిని సందర్శించి పశువులు, గొర్రెలు, మేకలు, కుక్కలు, పందులు, కోళ్ల తదితర 15 అంశాలతో కూడిన సమగ్రమైన వివరాలను సేకరిస్తున్నారు, తద్వారా పాలు, గుడ్లు, మాంసకృతులు, ఇతరత్రా దిగుబడి ఎంత ఉందని ఈ గణాంకాల ద్వారా తెలుస్తుంది, ప్రతి అంశం కూడా సర్వే నిర్వహించిన తర్వాత ఆన్లైన్లో నిక్షిప్తం చేస్తున్నట్టు పశుసంవర్తక శాఖ పేర్కొన్నది, పశువులు లేని గ్రామీణ భారతాన్ని ఊహించడం ఈ రోజుల్లో కష్టం పల్లె జీవనంలో పశుసంపద ప్రధాన భాగంగా మారిపోయింది, ఈ రోజుల్లో ఒక జంతువు ఆధారం చేసుకుని ఒక కుటుంబం బతుకుతున్న పరిస్థితులు నెలకొన్నాయి, ఆ మూగ జీవులు వ్యవసాయ పొలాలలో రైతు కష్టాన్ని సమభాగం పాలుపంచుకుంటున్నాయి, దేశంలో పచ్చ సంపద వ్యవసాయంలో ఒక భాగం అయినప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థలో ఇది ఎంతో ప్రాముఖ్యతను పాత్రను పోషిస్తుంది, అతిపెద్ద పశు సంపద




కలిగిన దేశంగా భారతదేశ దేశాలలో మొదటి స్థానంలో నిలిచింది, తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుంచి రోజుకు పశుసంతతి అంతరించిపోతుంది, మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో వ్యవసాయంలో వెన్ను దండుగా నిలిచిన పశు సంపద మార్కెట్లో వస్తున్న నూతన ఆధునిక యంత్రాలు పరికరాలు రావడంతో పశు సంపద క్షీణించిపోయింది, ఒకనాడు పశువులు లేని గ్రామం ఇల్లు లేకపోలేదు వ్యవసాయంలో ప్రధాన పాత్ర పోషించిన పశువులు రాను రాను మారుతున్న కాలానుగుణంగా తగ్గిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంది, ముఖ్యంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆవులు ,ఎద్దులు, బర్రెలు, దున్నలు, సంఖ్య తగ్గినప్పటికీ మాంసం ప్రియుల సంఖ్య పెరగడం వల్ల గొర్రెలు మేకలు, కోళ్లు సంతతి మాత్రం తగ్గలేదు, ప్రతినిత్యం మానవుని జీవనశైలిలో మాంసకృతి ప్రధాన ఆహారంగా తయారయింది, ఏ ఒక్క చిన్న శుభకార్యం జరిగిన తప్పకుండా మాంసతృతులు మటన్ ,చికెన్, లేని శుభకార్యాలు చాలా తక్కువ

అందుకే మేకలు గొర్రెలు, కోళ్ల పెంపకం చేపట్టి ఉపాధి పొందుతున్నారు, కానీ వ్యవసాయాన్ని పండగ చేస్తున్న పశువులు మాత్రం మచ్చుకైనా కూడా కనిపించడం లేదు, ప్రభుత్వాల అసమర్థత పశుసంవర్తక శాఖ నిర్లక్ష్యంతో రోజురోజుకు గ్రామీణ ప్రాంతాలలో పశుసంతతి అంతరించిపోతుంది, ప్రభుత్వం పశు సంతతి పెంచవలసిన బాధ్యత ఉన్నప్పటికీ గత ప్రభుత్వాల అసమర్థత వలనే పశుసంవర్తక శాఖ నిర్వీర్యమైపోతుంది, రాష్ట్రంలో మొక్కుబడిగా పశు సంవర్తక శాఖ విధులు బాధ్యతలు చేపట్టి కాలం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, గ్రామాలలో పశువైద్యశాలను కూడా ఎక్కడో



ఒకచోట ఉన్నప్పటికీ పశువు వైద్యశాలలో అందుబాటులో మందులు లేకపోవడం 30 సంవత్సరాల నుంచి పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాల నియామకం చేపట్టకపోవడం మూలంగా మొక్కుబడిగా పశువైద్యశాలలో కనిపిస్తున్నాయి, ఇప్పటికైనా ప్రభుత్వం వివరాలు కార్యక్రమం చేపట్టి వెంటనే అంతరించిపోయిన పశువుల సంతతి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని రైతాంగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది,

# సిఎంఆర్ఎఫ్ పై తప్పుడు ప్రచారం చేస్తున్న మీడియా



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ క్యాంప్ ఆఫీసులో బిఆర్ఎస్ జిల్లా నాయకుల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో జిల్లా నాయకులు లూనవత్ అశోక్, కత్తుల ఎలెందర్, భూక్యా దాము నాయక్ లు మాట్లాడుతూ కోట్ల రూపాయల చెక్కులు ఇచ్చాడు. అవినీతి అనేది మా నాయకుడు చేయలేదు. ఆసుపత్రుల్లో ఇచ్చే పత్రాలు అసలువా నకిలీవా మా నాయకుడు ఎలా పరిశీలించాలి. వచ్చేది ఒకటి, రెండు కాదు నెలకు వెల్లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు వస్తాయి. అత్యధిక చెక్కులు ఇచ్చినది కూడా మా నాయకుడు. రోగులు పోరాడి వచ్చిన ప్రతి పెదొడివి దరఖాస్తులు అసలువా, నకిలీవా అని అడిగి సంతకం పెట్టాతారా....! అలా అడిగితే కూడా మళ్ళీ రాద్ధాంతం చేస్తారు రోగులు. పెదోడు ఆసుపత్రిలో అవస్థ పడ్డ వాళ్ళు మా ఆఫీస్ కి వస్తె వారు ఇచ్చిన కాగితాల మీద సంతకం పెట్టి అమ్మ, అన్న, అక్క, బాపు అంటూ రోజు బుక్కెడు బువ్వ పెట్టి వందల కొద్దీ వచ్చే సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు తీసుకొని హైదరాబాద్ పంపి, అవి వచ్చినాక ఫోన్లు చేసి పిలిచి చెక్కులు ఇచ్చి వారికి సహాయం చేయడం తప్ప, మా నాయకునికి ఎమ్ తెలియదు. కాని ఈ రాజకీయ నాయకులు మా నాయకుడిపై కుట్ర చేసి ప్రతిదీ శంకర్ నాయక్ కి రుద్దాలని చూస్తే ఊరుకోము. తప్పు ఎవరు చేశారు ఎక్కడ జరిగింది దాన్ని పక్కన పెట్టి మా నాయకుడి మీద నిందలు మోపడం చాలా తప్పు. దాదపుగా 18 ధవాఖనలపై ఆరోపణలు వస్తె ఏ ఎమ్మెల్యే ఫోటో, పేరు వాడకపోవడం లేదు కాని మహబూబాబాద్ లో ఏంటి ఇలా ఈ టీవీ ఛానల్...! ఒక్క ఛానల్ ఒక్క ఈ టివిలో మా నాయకుడిని కావాలి అని బాధనమ్ చేస్తున్నారు. ఒక్కటి వారు నిరూపించారా, ఎమ్మెల్యే గా ఓడిపోయిన ఇంకా ప్రజలు వారి మాటల్లో, భాషల్లో, భావాల్లో మా నాయకుడుని ఒక ఎమ్మెల్యే లాగా భావిస్తున్నారు. మా నాయకుడు శంకర్ నాయక్ వారికి అండగా ఉంటూ, పదవిలో ఉన్న నాడు ఎలా ఉన్నాడో అలాగే ఇప్పటికీ ప్రజలతో ఉంటున్నాడు. ప్రజలతో మమేకమై తిరుగుతున్నాడు. శంకర్ నాయక్ అనే వాడు ఇలానే తిరిగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్ళీ హవా నడిపిస్తాడు అనే కారణం ఇంకా అనేక కారణాలతో ఆయనను బాధానాం చేస్తూ ఎక్కడ ఏ సంఘటన జరిగినా దాన్ని మా నాయకుడి మీద రుద్దాలని చూస్తున్నారు. మా నాయకునికి ఓపిక సహనం అన్ని ఉన్నాయి. మా మీద బురద చల్లిన కొద్ది రోజుల తర్వాత ప్రజలకు తెలుస్తుంది.. మమ్మల్ని ప్రతి సారి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు కానీ ప్రజల కోసం అన్ని బరిస్తం. మహబూబాబాద్ ప్రజలు మా పట్ల ఎంతో నమ్మకంగా ఉన్నందుకు వారికి శిరస్సు వచ్చి నమస్కారాలు తెలుపుతున్నం . సిఎంఆర్ఎఫ్ చెక్కులు వాటి లావాదేవీలపై పూర్తి స్థాయి విచారణ అధికారులు చేయాలి, వారికి పూర్తి స్థాయిలో అన్ని సహకారాలు అందిస్తామని , ప్రజల శ్రేయస్సే మాకు ముఖ్యం అని మాట్లాడే నాయకుడు. అదే కాకుండా ఒక దరఖాస్తు వచ్చిన నాటి నుండి ఒక స్థానికంగా ఎమ్మార్వో, ఆర్డిఓ, ప్రత్యేక అధికారులు, చొరవచూపి ప్రతి దరఖాస్తులు పరిశీలిస్తారు. కానీ వీరిని అందరిని ఎవరిని అనుమానించకుండా, మా నాయకుడి మీద కావాలని నిందలు మోపుతున్నారు. అవకతవకలు జరిగినాయని జిల్లా అధికారులు భావిస్తే ఎవరు ఎలాంటి విచారణలు చేసి సీఎం రిలీఫ్ ఫండ్ మీద సంతకాలు చేశారో...! విచారణ చేసిన అధికారి మీద మొదట కేసు నమోదు చేయాలి, విచారణ నిమిత్తం హాస్పిటల్ కి వెళ్లి విచారిస్తే గాని ముందుకు కదలని ఫైళ్ళని ఎలా శాంక్షన్ చేశారు జిల్లా అధికారులు. ఒక హాస్పిటల్ బిల్లులు ఇచ్చింది అంటే, హాస్పిటల్ పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుంది. కానీ అలాంటిది ఏమీ లేకుండా అప్పుడు ఉన్న శాసనసభ్యుల మీద నిందలు మోపడం సరికాదు. హాస్పిటల్ నుండి బిల్లులు బయటికి వచ్చాయి అంటే, హాస్పిటల్స్ సిబ్బంది ఇంతగా సహకరించి దొంగ బిల్లులు తయారు చేస్తున్నారో...! మనకు పూర్తిగా అర్థమవుతుంది. అలాంటప్పుడు నియోజకవర్గంలో చాలా హాస్పిటల్స్ ఉండి, శాసనసభ్యులు కాకుండా, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ, మంత్రులు ఉన్న జిల్లా కేంద్రంలో ఒక్క శాసనసభ్యుని మీద నింద మోపడం సరికాదు. సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక్క శాసనసభ్యులు ఇచ్చేది కాదు. జిల్లా కేంద్రం అయినంత మాత్రాన పక్కన ఉన్న నియోజకవర్గాల వారు కూడా వచ్చి, పెద్ద ఆస్పత్రి ఉంది కదా అని చెప్పి చూపించుకుంటారు. అలాంటి వేళలో ఆసుపత్రికి పూర్తిగా విచారించి, వివరాలు సేకరించాలి అధికారులు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్, యూత్ మండల అధ్యక్షులు బానోత్ దాము నాయక్, ఏ.ఎం.సి మాజీ డైరెక్టర్ లు కత్తుల ఎలేందర్, దారావత్ బాలునాయక్, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ వెంకన్న, గూగులోత్ రామచందర్ నాయక్, కాంపాటి ఉప్పలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు భానోత్ నవీన్, టిఆర్ఎస్ మండల నాయకులు భూక్యా సురేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సామ్రాట్, సత్యనారాయణ మండల నాయకులు, అర్బన్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# వణికిస్తున్న జ్వరాలు..

## అత్యవసర సేవలకు అప్రమత్తంగా ఉండాలి.

## 108,102,1962 వాహనాల తనిఖీల్లో జిల్లా మేనేజర్ చంద్రశేఖర్.

ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: సీసనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ,చీకున్ గున్యా లాంటి జ్వరాలు పెరిగిపోతున్నందున అత్యవసర సేవలకై సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా మేనేజర్ చంద్రశేఖర్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం రోజున ఏటూరునాగారం, మంగపేట,తాడ్వాయి,వాజేడు మండలాల 108,102 అమ్మఒడి వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 108 అంబులెన్స్ లు వనాకాలంలో సీసనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని 108 కి సమాచారం వచ్చిన వెంటనే బాధితుల ల దగ్గరికి త్వరగా చేరుకొని ప్రధమ చికిత్స అందించి,మెరుగైన వైద్యం కోసం దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రాణ పాయ స్థితి నుండి కాపాడాలని కావాల్సిన ప్రధమ చికిత్సను అందించాలని అన్నారు.అలాగే అంబులెన్స్ అన్నివేళలా ప్రాణవాయువును అందుబాటులోఉంచుకోవాలని,అవసరం ఉన్న మందుల నిల్వలను ఉంచుకోవాలని సిబ్బందిని అదేశించి వాహనాలను ఎప్పటికి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించి సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల నిల్వలు(ఇండెంట్) వాహన రికార్డులను పరిశీలించారు. బాధితుల నుండి సమాచారం క్లుప్తంగా వినడానికి



నూతన టెక్నాలజీ తో కూడిన ఇయర్ ఫోన్ ని సిబ్బందికి ఇచ్చారు.

### గర్భిణీ స్త్రీలను సురక్షితంగా చేర్చాలి.

అమ్మఒడి 102 వాహనాలు గర్భిణీ స్త్రీలకు వరం అని ,నెలవారీ చెకప్ ల కోసం వచ్చే గర్భిణీ స్త్రీలను సురక్షితంగా చేర్చాలని 102 అమ్మ ఒడి వాహన డ్రైవర్లను ఆదేశించారు. స్థానిక ఆశ వర్కర్ల నుండి సమాచారం అందిన వెంటనే గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద నుండి ఆసుపత్రికి తరలించి చెకప్ ల అనంతరం మరల ఇంటి వద్ద జాగ్రత్తగా చేర్చాలని, మండల,జిల్లా ఆసుపత్రుల నుండి డిశ్చార్ అయిన బాలింతలకు ఆపరేషన్ సమయంలో కుట్లు వేస్తారు కనుల వాహనాలను అప్రమత్తతో నడిపి సురక్షితంగా ఇంటికి చేర్చాలని సూచించారు.అనంతరం వాహనాలను శుభ్రంగా ఉంచుకోవాలని దాని వలన గర్భిణీ, బాలింతలకు ఇన్ఫెక్షన్ల నుండి విముక్తి ఉంటుందని అన్నారు. వాహనాల రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంది అమ్మఒడి వాహన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో 108 సిబ్బంది ఈఎంటి రాజు కుమార్, నరేష్, రాజు కుమార్,బద్ధి రాజు కుమార్,ఉప్పుల రాజు కుమార్,పైలట్లు దశరథం, కోటి, గణపతి, భాస్కర్, 102 సిబ్బంది రవీందర్, సంతోష్, తేజ,సందీప్ ఉన్నారు.

# నీ చిట్ట బయట పెడతాం



## తక్కెళ్ళపల్లి రవీందర్ రావు నోరు అదుపులో పెట్టుకోనీ మాట్లాడు, సీఎం ని అనేంత మోగొనివా నువ్వు ఎంపీ బలరామ్ నాయక్

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులు క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు పై పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఒక సీఎం స్థాయి హోదాన్ని మరిచి నోటికొచ్చినట్టు ఒక అచ్చొచ్చిన ఆంబోతుల విచ్చలవిడిగా అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు యొక్క వ్యాఖ్యలను ఖండిస్తూ అలాగే వారి యొక్క వ్యాఖ్యలు వెనకకు తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా పార్టీ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే విప్ జటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డడాక్టర్ భూక్యా మురళి నాయక్ పాల్గొని మాట్లాడుతూ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అనే వ్యక్తి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే కార్యక్రమాలు చూసి మతి దొబ్బింది అతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వాక్యాలు వెంటనే బేషరతుగా వెనక్కి తీసుకొని, ప్రజలందరి ముందు బహిరంగ క్షమాపణ చెప్పలి. లేకుంటే ప్రజలే తిరగబడి నీకు గట్టి బుద్ధి చెప్తారు అని అన్నారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల పక్షాన ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ అటువంటి వ్యక్తి విగ్రహం సెక్రటరీ ముందు పెడుతుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక దురు బుద్ధితో మాట్లాడుతున్నారు వారి మాటలు ఇక సాగవు టిఆర్ఎస్ నాయకులు మీ ఆటలు. మీరు చేసిన అవినీతి అంతా బట్టబయలు అయితది బయటపెడతాం. మీ యొక్క బీఆర్ఎస్ పరిపాలన ఎలా సాగిందంటే నిన్నగాక మొన్న మహబూబాబాద్ జిల్లాలో లో సిబిఐ అధికారులు పలు ఆసుపత్రుల్లో తనిఖీలు సోదాలు నిర్వహించారు. ఆ యొక్క సోదాలలో బిఆర్ఎస్ నాయకుల యొక్క చేతివాటం బయటపడిందన్నారు పేదలకు చెందాల్సిన సీఎం రిలీఫ్ ఫండ్ ను కూడా విడిచిపెట్టకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆస్పత్రుల దొంగ పత్రాలను సృష్టించి కోట్లాను కోట్లు దండుకున్నారని ఈ యొక్క చర్య సిగ్గుచేటని వ్యాఖ్యానించారు, వీరు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి గురించి మాట్లాడటం సిగ్గు చేటు. ఏరోజు ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగి గెలువని నాయకులు పార్టీ ఇచ్చిన నామినేటెడ్ పోస్టులు పొంది ఈరోజు విచ్చలవిడిగా మాట్లాడితే సరికాదు, ఆ మాటలను వారి విజ్ఞతకే వదిలేస్తామన్నారు రాష్ట్ర సీఎం గురించి మాట్లాడే స్థాయి వారిది కాదన్నారు. ఎవరి దయదాక్షణల వల్ల ఈరోజు ఎమ్మెల్యేగా గెలవలేదన్నారు ప్రజలు నన్ను అఖండ మెజార్టీతో ఒక నాయకుడిగా ఒక చదువుకున్నటువంటి ఉన్నతమైన వ్యక్తిగా నన్ను ఆదరించి ఈరోజు ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగింది. ఇకపై నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పైన ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన బిడ్డ ఖబర్దార్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అలాగే చట్టపరంగా వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు మీలాగా సంస్కారహీనులుగా మాట్లాడే సంస్కృతి మా యొక్క నాయకులకు, ఒక ఎమ్మెల్యేగా నాకు ఏ రోజు లేదన్నారు. సంస్కారహీనంగా మాట్లాడే వ్యాఖ్యలను ఇకపై నుండి మానుకోవాలని మీలాగా ప్రెస్ మీట్లు పెట్టి మాట్లాడడం మాకు కూడా తెలుసు, కాకపోతే ప్రజలు మమ్మల్ని నమ్మకం మీద అఖండ మెజార్టీతో గెలిపించారని వారి యొక్క అభివృద్ధి సంక్షేమ పథకాలు ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలుగా మేము నిత్యం వారి యొక్క సేవలో నిమ్నమై పని చేస్తున్నామని, అదే తప్పుదోవ పట్టించడానికి ఇష్టం వచ్చినట్టు నోరు జారితే మాత్రం చూస్తూ ఊరుకోబోమనీ గట్టిగా హెచ్చరించారు. ప్రజల విషయంలో, కార్యకర్తల విషయంలో గానీ టిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు ఇష్టం వచ్చినట్టు దురుసుగా ప్రవర్తించిన, మాట్లాడిన ఇకపైనుండే వారి పైన చట్టపరంగా తగు చర్యలు ఉంటాయని, మహబూబాబాద్ లో ఎవరైతే భూకబ్జాలకు పాల్పడి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్న వారి దగ్గర నుండి తక్షణమే ఆ భూములను విడిపిస్తామని తిరిగి ఆ యొక్క భూములను ప్రభుత్వానికి అప్పగిస్తామన్నారు. రాష్ట్రంలో ఏదైతే గౌరవ సీఎం పర్మిషన్ లేకుండా అక్రమంగా చెరువులను కబ్జా చేసి నా యొక్క స్థలాల్లో భవనాల నిర్మించారు ఆ యొక్క భవనాలను హైడ్రాతో కూల్చివేస్తున్న సంగతి తెలంగాణ ప్రజానీకం ప్రశంసిస్తుందన్నారు అదే తరహాలో కూడా చెరువులను కబ్జా చేసి కట్టినటువంటి భవనాలను కూడా కూల్చే ప్రక్రియ అధికారులతో కలెక్టర్లతో చర్చించి మొదలు పెడతామన్నారు. మానుకోట అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య మాట్లాడుతూ తక్కెలపల్లి రవీందర్రావు నువ్వు సంపాదించిన అక్రమ ఆస్తుల గురించి బయట పెట్టాలనుకుంటే, నాకు ఐదు నిమిషాలు చాలు. నువ్వు ఎమ్మెల్సీ పదవిలో ఏ విధంగా వచ్చావో, టిఆర్ఎస్ ప్రభుత్వం నిన్ను ఎందుకు ఎన్నుకున్నదో, ప్రజలందరికీ తెలుసు. నువ్వు ఒక వార్డ్ కౌన్సిలర్ గా గెలవలేని వాడివి, చదువుకునే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన నీకు ఇన్ని కోట్ల ఆస్తి ఏ విధంగా వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలి. నువ్వు కాలేజీల పేరిట చేసే దందా మానుకోట నుండి సూర్యాపేట వరకు తెలుసు. 5, 6 కోట్ల విలువైన నీ ఇంటికి పర్మిషన్ లేదు. నీ బీఈడీ కాలేజీలో ఒక హెూదాలో ఉండి పర్మిషన్ లేకుండా ఏ విధంగా ఇల్లు కట్టావు. నీ బీఈడీ కాలేజీల్లో ప్లాట్లు చేసి అమ్మిన భూమిని మళ్లీ తిరిగి తీసుకున్నావో అందరికీ తెలుసు. ఆ ప్లాట్ లకి చారనో, బారనో ఇచ్చి బాధితులను బెదిరించి తక్కువ డబ్బులు ఇచ్చి మోసం చేసినావు. ఆ ప్లాట్ల డబ్బులు అడుగుతే కేసులు పెట్టి బెదిరించినవ్, మాజీ శాసనసభ్యులు బండి పుల్లయ్య ఆ రోజుల్లో నీపై ఆరోపణలు చేస్తే మేము కదా నిన్ను కాపాడింది. మా తోటి నాయకుని అనుకున్నాం కానీ యుద్ధం దిగజారి మోసం చేస్తావ్ అనుకోలేదు. తుపాకులు పట్టుకొని నక్సలైట్లు అని బెదిరించి మమ్మల్ని మోసం చేస్తివి కదా. ఉద్యమకారులను మోసం చేస్తే కదా...! 2018లో ఉద్యమకారులు కలిసి జిల్లాలో సమావేశం ఏర్పాటు చేస్తే నన్ను అరెస్టు చేయడానికి నువ్వు పన్నిన పన్నాగం అందరికీ తెలుసు. టిడిపి వాళ్ళకి నువ్వు చేసే పనులు నచ్చక, నిన్ను వెళ్ళగొట్టే పరిస్థితి వస్తే, ముఖం చాటేసి, ముఖం ఎక్కడ పెట్టుకోవాలో తెలియక కెసిఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీలో పోయి తలదాచుకున్నావు. టిఆర్ఎస్ పార్టీలో కూడా గ్రూపు రాజకీయాలు చేస్తూ, ఒక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యురాలు ఓడిపోవడానికి కారణమయ్యావు. తెలంగాణ ఉద్యమంలో నువ్వు చేసిన పోరాటం తెలంగాణలో మరో పోరాటంగా చెప్పుకోవచ్చు. తెలంగాణకి ద్రోహం చేసిన చరిత్ర నీది. ఉద్యమకారులను మోసం చేసి, వారిని నీ వెంబడి తిప్పుకుంటూ మోసం చేస్తున్నావు. 2014లో ఉద్యమకారులకు టికెట్ ఇస్తుంటే, అడ్డుపడి కోట్లకు ఆశపడింది నువ్వు కదా. టిఆర్ఎస్ పార్టీ చేసే మోసాలను చూడలేక కాంగ్రెస్ పార్టీలో చేరాను. నేను పదవులకు ఆ రోజు ఈ రోజు ఆశ చూపలేదు. అందుకే నేనుఈ స్థాయిలో కూర్చున్నాను. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం నా పట్టుదల, శ్రమ ను నమ్ముతాను కాబట్టే ఇక్కడ ఉన్నాను. సుమారుగా 300 మందితో జరిగిన యొక్క ఈ ప్రెస్ మీట్ లో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, వార్డు కౌన్సిలర్స్, పోతరాజు రాజు, భూక్యా శీను, విజయలక్ష్మి, నాగమణి శ్రీను, టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు విట్టకంటి రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, గూడూరు బీ.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, డోర్నకల్ మండలం భూత్



కాంగ్రెస్ నాయకులు గుణగంటి కమలాకర్, నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లపల్లి ప్రభాకర్, టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కో - ఆర్డినేటర్ పింద్రాల రాందాసు, డిసిసి అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, నేరుటి సురేష, డిసిసి ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాలిల్, సల్వాధి దిలీప్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి, ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు రామిశెట్టి వీరేందర్, టౌన్ ప్రధాన కార్యదర్శి బొల్లు రాజు, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, ఏ బ్లాక్ అధ్యక్షరాలు విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిరోజ్, ఆవుల సతీష్, ఫయాజ్, రియాజ్, వర ప్రసాద్, సింగం మనోహర్, రావిషెట్టి శేఖర్, గాంధీ వీరన్న, వెంకన్న, అజయ్ యాకూబ్, తోట వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డులో వైద్య శిబిరం

### 14 నెంబర్ పిహెచ్సిలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి.

### పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ డిమాండ్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు నెహ్రూ బస్తీలో వైద్య శిబిరాన్ని 14వ నెంబర్ పిహెచ్సి ఆధ్వర్యంలో నిర్వహించారు . మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు డెంగ్యూ ,మలేరియా విష జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు వార్డులో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నేటి వైద్య శిబిరంలో సుమారు 80 మంది ప్రజలకు రక్త పరీక్షలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించగా అందులో నలుగురికి సీజనల్ జ్వరం ఉందని నిర్ధారించడం జరిగింది. కానీ రామవరం పి హెచ్ సి లో ఓపి రోగుల సంఖ్య పెరిగిన దానికి అనుగుణంగా వైద్యాన్ని అందించే స్టాఫ్ లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పెరిగిన ఓపికి తగ్గట్టుగా స్టాఫ్ నర్స్ లు ,ఏఎన్ఎంలు, సబ్ స్టాప్ అటెండర్ ,స్వీపర్ ,ఫుల్ టైం డాక్టర్ని ,ఫార్మస్టిక్ అలాగే ఆశా వర్కర్లను పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు .18 మంది పనిచేసే దగ్గర పదిమంది చేస్తే ఎలా ప్రజలకు వైద్యం అందుతుందని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి స్టాప్ సంఖ్యను పెంచాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నీ వైద్య శిబిరంలో డాక్టర్ రాము మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ,జ్వరం లక్షణాలు కనిపియ్యగానే వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు రావుల కవిత, తార ,ఆశా వర్కర్ భవాని, ఆఫీస్ సబార్డినేట్ సుదర్శన్, అంగన్వాడి టీచర్ సరోజ ఏరియా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీసనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి అప్పయ్య.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఈ మధ్యకాలంలో కొన్ని వార్తాపత్రికలలో తరచుగా సీజనల్ వ్యాధుల పట్ల, బాధపడుతున్న గిరిజన గ్రామాలుఅని, ప్రచురిత మైనందున జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ అప్పయ్య స్పందిస్తూ ,సీజనల్ వ్యాధులు గత జులై 15వ తేదీ నుండి మొదలవడం వాస్తవమే, వాటి నివారణకై ఆరోగ్య శాఖ ప్రతి 15 రోజులకు ఒకసారి ఇంటింటి ఫీవర్ సర్వే, ఆశాలతో ,ఒక్కొక్క ఆశ రోజుకి 20 ఇండ్లను చొప్పున ,చేయడం జరుగుతుంది .అదేవిధంగా ప్రతి గ్రామంలో ఒక దఫా, మెడికల్ క్యాంపులు నిర్వహించడంజరిగింది .ఇకముందు అవసరం ఉన్న చోట పరిస్థితులను బట్టి, నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలవైద్యాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు జిల్లాలలో గల మొత్తం ప్రజలను దాదాపుగా 2లక్షల 80 వేల జనాభాను, 72 వేల ఇళ్లలో, ఆశాల ద్వారా ఫీవర్ సర్వే ద్వారా ,జల్లెడ పట్టి 56వేల మలేరియా టెస్టులను, 6,380 డెంగ్యూ రాపిడి టెస్టులను, 2 వేల పైచిలుకు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి డెంగ్యూ టెస్ట్ కొరకు శాంపిల్స్ సేకరించి ,తెలంగాణ హబ్ కి పంపించి, టెస్ట్ చేయడం జరిగింది. ఇంటింటా సర్వే లో 72 వేల గృహాలకు గాను దాదాపు 50 వేల గృహాలలోగల ,గోళాలలో ,డ్రమ్ములలో లార్వా ఉండడం గమనించడం జరిగింది. అలాగే కరపత్రాలను ,పంచి లార్వ నిర్మూలనకై అవగాహన కల్పిస్తున్నాము. దానితోపాటు వాట్సప్ గ్రూపులలో ,కూడా ప్రజలను,ప్రజాప్రతినిధులను ,యువతనుఉద్యోగస్తులను ,దోమల నిర్మూలన కొరకు సహాయం చేయడానికి , వారంలో రెండు సార్లు పోస్ట్ చేస్తున్నాము .ఈ విధంగా చేస్తున్నప్పటికీ ప్రజల సహకారం లేని చోటనే ఇంకా జ్వరాలు, ఎక్కువగా వస్తున్నాయనిఅనిపిస్తుంది .ఇప్పటికైనాదోమలుపుట్టకుండా ,కుట్టకుండా ఉండాలంటేఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలకు, ఇంటింటి ఫీవర్ సర్వేకి, సహకరించాలని కోరుతున్నాము.

# భారీగా కలప దుంగలు స్వాధీనం



ఏటూరునాగారం(రాంనగర్)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: గడిచిన 5 రోజుల క్రితం ఎగువ ప్రాంతాన కురిసిన భారీ వర్షాలకు గోదావరిలో నదిలో కొట్టుకు వచ్చిన భారీ టేకు, పెద్దగిదుంగలను (మొట్లు) కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చాపల పెట్టె పడవల సహాయం తో పట్టుకుని కోయగూడా ఎల్లాపూర్ గ్రామ శివారులో గోదావరి సరిహద్దున దాచి పెట్టైనట్లు విశ్వసనీయ సమాచారంతోఏటూరునాగారం ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నరేందర్ తన సిబ్బందితో కలిసి వాటిని స్వాధీన పర్చుకొని ట్రాక్టర్ లో ఏటూరునాగారం లోని ఫారెస్ట్ ఆఫీస్ కి తరలించారు.

# దోబూచులాడుతున్న సంక్షేమ పథకాలు!! ప్రభుత్వానికి కష్టకాలం!!


## ఆర్థిక సమస్యతో నెట్టుకొస్తున్న ప్రభుత్వం!!

# రాష్ట్ర ఖజానా ఖాళీ!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యతో కొట్టుమిట్టాడుతూ పరిపాలన కొనసాగిస్తున్నారు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఆ తర్వాత 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించింది, 9 సంవత్సరాల పరిపాలనలో టిఆర్ఎస్ ఈ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ముఖ్యంగా రైతాంగానికి సాగునీటి ప్రాజెక్టులు పల్లె , పట్టణం ప్రగతి నిధులు రైతు బంధు పథకం, రైతు బీమా పథకం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు వేదికలు, వైకుంఠ దామాలు,



గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలు, పట్టణ ప్రాంతాలలో రోడ్డు వెడల్పు కార్యక్రమాలు, నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, జిల్లా ఎస్పీ కార్యాలయాలతో పాటు, మెడికల్ కళాశాలలో, జిల్లా ఆస్పత్రులు తదితర అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో నా ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసినట్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చేసిన అప్పును బహిర్గతం చేసింది, మన ప్రభుత్వం చేసిన అప్పుకు ఇప్పటి ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నాన్న కష్టాలు, తంటాలు పడుతు అమలు చేసే దిశగా ముందుకు సాగుతుంది, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలులో 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ అతిపెద్ద హామీగా మీ రాష్ట్రంలో ఉంది, ఈ పథకానికి ప్రభుత్వం ఇప్పటికి 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల ను



పంట రుణమాఫీ కింద మాఫీ చేసింది, మొత్తం 44 లక్షల మంది రైతులకు గాను 31 వేల కోట్ల రూపాయలు నిధులు అవసరం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తన ఖజానాలో నిధులు లేక ఈ పథకాన్ని రకరకాల పేరుతో ఆలయాపన చేస్తుందని పలువురు అంటున్నారు, నిధులు లేకపోవడం వల్లనే ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అందరికీ సంపూర్ణంగా చేస్తామని కొంత సమయం పడుతుందని ప్రభుత్వం చెప్పగానే చెప్పుకొస్తుంది, రుణమాఫీ తో పాటు రైతు భరోసా పథకం కింద గత సంవత్సరం యాసంగి సీజన్ లో ఇవ్వవలసిన నిధులు ఇవ్వలేక రైతు భరోసా పథకం లో జరిగిన అక్రమాలను బయటపెడుతూ ఈ పథకాన్ని కి నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తుంది, 2024 సంవత్సరం వానాకాలం సంబంధించిన రైతు భరోసానిధులు ఇప్పటివరకు ప్రభుత్వం రైతులకు ఇవ్వకపోవడం వల్ల రైతులు వ్యవసాయం పెట్టుబడుల కోసం వట్టి వ్యాపారాలు ఆశ్రయించి అప్పులపాలయ్యారు,రైతు భరోసా పథకం అమలు చేయాలంటే అభిప్రాయ సేకరణ జరగాలని అభిప్రాయ సేకరణతో పాటు మంత్రివర్గ ఉప సంఘానికి నియమిస్తూ ప్రభుత్వం దాదాపు నాలుగు నెలల సమయం అవుతున్న ఇప్పటికి రైతు భరోసా పథకానికి సంబంధించి విధివిధానాలను ప్రకటించలేదు, రైతు భరోసా పథకం పైన తెలంగాణలోని 33 జిల్లాలలో రైతుల ద్వారా అభిప్రాయ సేకరణ తీసుకున్న ప్రభుత్వం విధివిధానాలను వెంటనే ప్రకటిస్తామని ఇప్పటివరకు ప్రకటించకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు కొరత ఏర్పడడం వల్ల ఆలయాపన చేస్తుందని పలువురు అంటున్నారు, ఈ రెండు పథకాలు కోసం ప్రభుత్వం మెడ మీద కత్తిలా సామ్ కొనసాగుతుంది, రైతు రుణమాఫీకి మరో 12 వేల కోట్ల రూపాయలతో పాటు, రైతు భరోసా పథకానికి ఈ సంవత్సరం 2024 వానాకాలం, యాసంగి రెండు సీజన్లలో మొత్తం 20 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అవసరం ఈ రెండు పథకాలకే మరో వచ్చే నెలలోపు 30 వేల కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి ఏ విధంగా వస్తాయో ప్రతి ఒక్కరులో అనుమానాలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, మిగతా పథకాలైన ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు 2500 రూపాయలు, ఆసరా పెన్షన్ కోసం ప్రతి ఒక్కరికి 2000 నుంచి 3000, 3000 రూపాయలు పించనున్న పింఛన్దారులకు 4000 రూపాయలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు నిధులు కూడా అవసరం, అదేవిధంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఒక్కొక్క ఇంటికి 5 లక్షల రూపాయలు చొప్పున చెల్లించి ఇల్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీకి కూడా నిధులు కావాలి, కేవలం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు పథకాలు మాత్రం అమలు అవుతున్నాయి, ఈ విధంగాఈ ప్రభుత్వానికి సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కొన్ని వేల కోట్ల రూపాయల నిధులు వచ్చే అక్టోబర్ నాటికి సమకూర్చుకునే సమయం దగ్గర వస్తుంది, ఇప్పటికే పథకాలు సక్రమంగా అమలు కాకపోవడంతో



ఒకపక్క రైతులలో మరొక వివిధ పథకాల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు, ప్రభుత్వం ఏది ఏమైనా 2023 ఎన్నికల్లో అధికారంలోకి రావాలని లక్ష్యంతో ఇచ్చిన హామీలు ఏమిరా అమలు చేస్తారో మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర వస్తున్న సందర్భంగా ప్రభుత్వానికి ఒక పెన్ను సవాల్ గా సంక్షేమ పథకాలు మారనున్నాయి, సంక్షేమ పథకాల తో పాటు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెట్రేగిపోతున్న సందర్భంలో జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రభుత్వం ధైర్యంగా ప్రకటిస్తుంది, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చుక్కలు చూపించే అవకాశాలు కనిపిస్తున్నాయి, గత ప్రభుత్వం సంక్షేమం పథకాల పేరుతో అభివృద్ధి పేరుతో కొన్ని లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి చేసినప్పటికీ ఈ రాష్ట్రంలో అప్పులు మితిమీరి పోయాయి, గత ప్రభుత్వం పెట్టినప్పుడు వల్ల ఈ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభాని గట్టెక్కి ఈ రాష్ట్రాన్ని ధనిక రాష్ట్రంగా అప్పు లేని రాష్ట్రంగా ఎప్పుడు చేస్తుందని ప్రతి ఒక్కరు అంటున్నారు, ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయక తప్పని పరిస్థితి ఎదురయింది,

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి!!

### తెలంగాణ రైతు సంఘం డిమాండ్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల వరకు గల రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రాబర్ట్ మాట్లాడారు. రుణమాఫీకి రాష్ట్రంలో 43 లక్షల పైగా రైతులు అర్హత సాధించగా, ఆగస్టు 15 నాటికి 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును చెల్లిస్తేనే రూ. 2 లక్షలు రుణమాఫీ





చేస్తామని ఆంక్షలు పెట్టడమే కారణమన్నారు. రైతు పాస్ బుక్, బ్యాంకులో అప్పు ఖాతా పేర్లలో తప్పుల కారణంగా, రేషన్ కార్డు లేదని నెపంతో అప్పులు మాఫీ చేయలేదన్నారు. చాలా సహకార బ్యాంకులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అప్పులు మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతుల అప్పుల వివరాలని ప్రభుత్వానికి పంపలేదన్నారు.రైతుల రుణమాఫీకి బ్యాంకులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలామంది రైతుల అప్పు ఖాతాలో జమ కాలేదన్నారు. అర్హత ఉండి అప్పు మాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఇండ్లకు వెళ్లి విచారణ చేసి మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది అమలు కావడం లేదన్నారు. ప్రతి మండలంలో వందల కొద్దీ అర్హత ఉన్న మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేస్తున్నారన్నారు. రుణమాఫీ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రుణాలు ఇవ్వటం లేదని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15000 ఇస్తామని ప్రకటించిన అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన తగదన్నారు. ఈ వర్షాకాలం సీజన్ అయిపోవస్తున్న ఇంకా తేల్చకపోవడం సరికాదన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) నాగేష్ కు వినతిపత్రం సమర్పించారు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ పట్టణ కమిటీలు ధర్నాకు మద్దతు పలికాయి. జే రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, ఎత్త మహేష్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీకై వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : ప్రభుత్వ నిబంధనలకు లోబడి రుణమాఫీ కానీ రైతులు తిరిగి తమకున్న అర్హతలతో వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పాత ఆర్డీవో కార్యాలయం ఆవరణలో వున్నా వ్యవసాయశాఖ కార్యాలయాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా రుణమాఫీ కానీ రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాన్ని, రైతు కుటుంబ వివరాల కోసం రేషన్ కార్డు లేని వారు తమ ఆధార్ కార్డుల వివరాలు, రెండు లక్షల రూపాయలు అప్పు దాటినా రైతులు ఎక్కువ ఋణం చెల్లిస్తే, వారికి 2 లక్షల రూపాయల రుణమాఫీ వస్తుందన్నారు. రైతులు ఈ నెల 30 తేదీ వరకు వ్యవసాయశాఖ కార్యాలయంలో రుణమాఫీకై దరఖాస్తు చేసుకోవచ్చని కొత్వాల అన్నారు. రైతులకు సందేహాలమైన వున్నట్లైతే వ్యవసాయ అధికారులకు సంప్రదించవచ్చున్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సిహెచ్. శాంతి, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, వసుమల్ల సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో విస్తృతంగావైద్య శిబిరాలు!!





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చర్లపల్లి జెత్యా తండా, పాత తండా, కుంటల్ల సామ్య తండా పెట్రాంచలక ఎర్రాయిగూడెం బోడు బర్లగూడెం మూడు తండా ఏ కాలనీ తండా బేతంపూడి కొత్త తండా గ్రామాలలో ఈరోజు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది ఈ శిబిరాలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించి ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణ అధికారి దేవా పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ సూపర్వైజర్లు గుజ్జ విజయ కౌసల్య సింగ్ పోరండ్ల శ్రీనివాస్ నాగు బండి వెంకటేశ్వర్లు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి అమూల్య రుక్సానా చందన శైలజ ఏఎన్ఎంలు నాగలక్ష్మి ఎల్లమ్మ స్వప్న సుజాత సైదమ్మ కళావతి రమాకుమారి వెంకటరమణ అరుణాదేవి లక్ష్మి అనసూయ అరుణకుమారి ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



## లీడ్ క్యాప్ భూములలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన
## రేవంత్ రెడ్డి సర్కార్ కి అభినందనలు

తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘాల లీడ్ క్యాప్
జెఏసి రాష్ట్ర కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): 1974లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ రవాణా చెప్పులు తయారీ చేయుటకు 1956 ఇండ్రస్ట్రియల్ చట్టం ప్రకారం హైదరాబాద్ గచ్చిబౌలిలో 42 ఎకరాలలో లేదర్ పరిశ్రమలు నిర్మించి నాయుడమ్మ పేరుతో లిడ్ క్యాప్ సంస్థను నిర్మించడం జరిగింది దుర్గం చెరువును అనుకోని ఉన్న లిడ్ క్యాప్ భూములను గత ప్రభుత్వాలు అక్రమ నిర్మాణం చేస్తూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి స్థాయి కబ్జాలు చేయడం జరిగినవి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులను కాపాడాలనే హైడ్రా సంస్థ ద్వారా లేదర్ పరిశ్రమలో అక్రమ కట్టడాలను కూల్చివేతలో భాగంగా కూల్చి వేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మరియు ఇండ్రస్ట్రియల్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కి, లిడ్ క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్ కి అభినందనలు తెలియజేసిన తెలంగాణ మాదిగ చర్మకారుల సంఘాల లిడ్ క్యాప్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఉన్న లేదర్ పరిశ్రమ భూములలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసే విదంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యవర్గం లో చర్చించి ఒక నివేదిక ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది అని ఆయన అన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులకు
## రివ్యూ మీటింగ్ నిర్వహించిన..జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పి. పాటిల్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులకు రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గురించి మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలని, పట్టణ ప్రాంతాల్లో, గ్రామాల్లో,ఎక్కువ జ్వరాలు ఉన్నాయో గుర్తించి రోగులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి సమయంలో వైద్యం అందించాలన్నారు. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి (sam,mam) పోషక విలువలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక , మాతాశిశు ఆరోగ్య కేంద్రాల్లో సీజేరియన్ అపరేషన్లను తగ్గించాలని, సాధారణ కాన్పుల శాతాన్ని పెంచాలని, తెలియజేశారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోఏదైనా సమస్యలు వస్తే వారి దృష్టికి తీసుకురావాలని, స్కూల్స్ లో 6 మెడికల్ ప్లాంట్స్ నాటాలని, పిల్లలకు ట్రెడేషన్ మందుల గూర్చి అవగాహన కల్పించాలని, టీ హబ్ పరీక్షా కేంద్రం లో ఇన్ టైం లో రిజల్ట్ రావాలని ,టీ హబ్ వారు రూట్ మ్యాప్ తయారు చేసి మెడికల్ ఆఫీసర్ కి ఇవ్వాలని ,ఎన్సిడి స్క్రీనింగ్ 100% చేయాలి అని గర్భవతుల నమోదు 100% అవ్వడానికి అర్బన్ లో ఆర్ పి, మహిళా సమాఖ్య ,మెప్మా, ఏపిఎం ,ఆర్ పి ఎస్ ,తో సమన్వయ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బాలాజీ, డాక్టర్ మధువరన్, డాక్టర్ రాకేష్, డాక్టర్ స్పందన ,డాక్టర్ కళ్యాణ్, మరియు జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ్ హస్తం కింద 135 మందికి
# లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేసిన

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : సివిల్స్ లో విజేతలుగా నిలవండి మెయిన్స్లో విజయం సాధించిన వారికి రూ.లక్ష అందజేస్తాం... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సివిల్స్ లో తెలంగాణ సత్తా చాటి తెలంగాణ గౌరవాన్ని జాతి స్థాయిలో నిలపాలి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సివిల్స్ మెయిన్స్కు క్వాలిఫై అయిన 135 మందికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున చెక్కుల అందజేత జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం పెరగాలని.. ముఖ్యంగా సివిల్స్ లో మన వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కాలరీస్ సామాజిక బాధ్యత నిధులతో ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ మెయిన్స్కు ఎంపికైన 135 మందికి అభ్యర్థులకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సివిల్స్లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే ఉండాలని, కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సూచించారు. మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధిస్తే మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తెలంగాణ మేధోసంపత్తిని దేశవ్యాప్తం చేయాలన్న ఉద్దేశంతో సివిల్స్ కు హాజరవుతున్న యువతకు ఆర్థిక ఇబ్బందులు తగ్గించడానికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించి తొలివిడతగా 135 మంది తెలంగాణ వ్యాప్త అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ విశిష్టమైన పథకం రూపకల్పనకు కృషిచేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సింగరేణి సంస్థ సహకారాన్ని ప్రశంసించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద వర్గాల పిల్లలు ఆర్థిక ఇబ్బందుల వల్ల సివిల్స్ లక్ష్యానికి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సహకారం అందించడం ద్వారా ఎక్కువ మంది సివిల్స్ పట్ల ఆసక్తి పెంచుకోవడం కోసం ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. సింగరేణి సహకారంతో అమలు తెలుపుతున్న ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న అభ్యర్థులందరూ తమ లక్ష్యసాధన పైన దృష్టి ఉంచి ఎక్కువమంది విజయం సాధించాలని , తెలంగాణ గడ్డకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సివిల్స్ అభ్యర్థుల కోసం సింగరేణి సౌజన్యంతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం వినూత్నమైన పథకమని దీని వల్ల తెలంగాణ నుంచి ఎక్కువమంది సివిల్స్ లో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ సభకు స్వాగతం పలుకుతూ ఈ పథకం ప్రారంభించిన నెల రోజుల్లోనే 172 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా అర్హులైన 135 మందిని ఎంపిక చేసామని వీరిలో ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరీలో 21 మంది, ఓబీసీ కేటగిరీలో 62 మంది, ఎస్సీ కేటగిరీ నుంచి 19 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి33 మంది ఉన్నారన్నారు. వీరిలో 22 మంది యువతులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. 135 మందికి స్వయంగా చెక్కులు ఇచ్చిన ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి సాధారణంగా ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనే మంత్రులు లేదా ఎమ్మెల్యేలు ఐదు లేక పది మందికి చెక్కులు స్వయంగా అందజేయటం చూస్తుంటాం. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరైన 135 మంది కూడా తాను చెక్కులు ఇవ్వటానికి ఉంటామని చెప్పి అందరికీ చెక్కులను పంపిణీ చేయడం విశేషం. దీనిపై సివిల్ అభ్యర్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ , కమ్యూనికేషన్స్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ కవ్వంపల్లి సత్యానారాయణ, రాష్ట్ర కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ బి.జనప్రసాద్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎన్ వి కే శ్రీనివాస్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్డీఎం సుభాని, అధికారుల సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులు, గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలి..

- ఆర్థిక అభివృద్ధి సాధించాలి..
- విద్యా అవకాశాలను
- సద్వినియోగం చేసుకోవాలి..
- పథకాలను వినియోగించుకోవాలి...
- ఆదివాసుల,గిరిజనుల అభ్యున్నతికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి..



రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా ఉన్నత అధికారులకు సూచన

ఏటూరునాగారం(రామప్ప)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: అడవిని నమ్ముకుని జీవించే నిర్మలమైన మనసు గల ఆదివాసుల,గిరిజనుల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మూడు రోజుల పర్యటన లో భాగంగా ములుగు జిల్లా కు చేరుకున్నారు.



గవర్నర్ ముందుగా యాదాద్రి జిల్లా పర్యటన అనంతరం రోడ్ మార్గంలో ములుగు జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. గవర్నర్ కు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు , జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర,ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో మహిళలు చిన్నారులు గవర్నర్ కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఉన్నత అధికారులతో ప్రత్యేకంగా భేటీ ఆయ్యారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ ఓ లు ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి కీ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు.గవర్నర్ జిల్లా అభివృద్ధిపై ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాను గవర్నర్ గా భాద్యతలు స్వీకరించిన తొలిపర్యటనగా షెడ్యూల్ ప్రాంతమైన ములుగు జిల్లా ను ఎంచుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. తాను కుడా గతంలో పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ మంత్రి గా పని చేసిన అనుభవం ఉంద న్నారు. ప్రభుత్వ పథకాలు బాగున్నాయని ప్రశంశించారు, పేదల అభ్యున్నతికి, గిరిజనులు ఆదివాసుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య ఆరోగ్య రంగాల్లో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఇదే స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో గిరిజనులు ఆదివాసులు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ స్ఫూర్తి కొనసాగాలని కోరారు. ఆధునిక సమాజంలో ఆదివాసులు గిరిజనులను భాగస్వాములు చేసేందుకు ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయన్నారు. వీరికి అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వీరి కోసం.జిల్లా లో కంటైనర్ హాస్పిటల్ వినూత్నం గా ఏర్పాటు చేయడం పట్ల మంత్రి సీతక్క ను ప్రత్యేకంగా అభినందించారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, మీరంతా అత్యుత్తమంగా విద్యను అభ్యసించి నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలనీ పేర్కొన్నారు. గిరిజనుల ఆదివాసులు ఆధునిక సమాజానికి అనుగుణంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో అన్ని రంగాల్లో ఆర్థికంగా పైకి రావాలని సూచించారు. ఇతర వర్గాలకు ఆదర్శంగా నిలువాలని ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ తొలి సారి జిల్లా పర్యటన కు గవర్నర్ రావడం పట్ల జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా రాష్ట్రము లోనే అత్యధిక అటవీ విస్తరణ%శీ% ఉన్నదని, 30 శాతం మంది ఆదివాసులు, గిరిజన ప్రజలు ఈ జిల్లా లో నివసిస్తున్నారని అన్నారు. ప్రజలు అంతా ఐకమత్యం తో నివసిస్తూ భిన్నత్వం లో ఏకత్వానికి ప్రతీక గా నిలుస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కీ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తున్నదని తెలిపారు.ఆదివాసుల గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆసియా ఖండం లో అతి పెద్ద ఆదివాసీ గిరిజన జాతర మేడారం మహాజాతార ప్రతీ రెండు ఏళ్లకు ఒకసారి అత్యంత వైభవంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జాతర జాతీయ పండుగ గా గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గవర్నరు గారిని కోరారు. ములుగు జిల్లా చరిత్ర, పర్యాటక కేంద్రాలు, జిల్లా విశిష్టత, విశేషాలను గవర్నర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితం గా మాతృ మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తో గోదావరి ముంపు ప్రభావిత ప్రాంతాలను తగ్గించినట్లు తెలిపారు. సమ్మక్క, సారలమ్మ యూనివర్సిటీ అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. జిల్లా లో అడవులు సంరక్షణ కు అన్ని తీసుకొంటున్నామని, క్రైమ్ రేట్ తగ్గిందని పేర్కొన్నారు. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.. మంత్రి సీతక్క గవర్నర్, ప్రిన్సిపాల్



సెక్రటరీల ను శాలువా తో సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహుకరించారు.అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర గవర్నర్ జిల్లాకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడా అవార్డు గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలు (ప్రొఫెసర్ పాండురంగారావు) ఇన్ టాక్ , డాక్టర్ రాచర్ల గణపతి, (రచయిత) డాక్టర్ అంబటి శ్రీజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, చల్ల మౌనిక, (రెజ్లింగ్ క్రీడాకారిని,) పి రజిత, (జిమ్నాస్టిక్,) పాలడుగు వెంకటేశ్వరరావు, (వాలీబాల్ గోల్డ్ మెడలిస్ట్) కాజంపురం దామోదర్, (ఎన్విరాన్మెంట్ సైన్సిస్ట్) కొమరం ప్రభాకర్, (సోషల్ వర్కర్) నేషనల్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, డాక్టర్ కొండల రామయ్య, (మ్యాథమెటిక్స్ టీచర్) తదితరులతో సమావేశం ఐయ్యారు. జిల్లా కు జాతీయ అంతర్జాతీయ స్థాయి లో పేరు ప్రాఖ్యతులు తీసుకురావడం పట్ల వారిని అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ పాండు రంగా రావు రామప్ప దేవాలయం, నిర్మాణం, సాండ్ బాక్స్ టెక్నాలజీ, ఆలయ విశిష్టత వివరించారు.

# గుట్కా గుట్టు రట్టు



పెద్దేముల్ (గౌతమ్ న్యూస్): మండల పరిధిలోని గోపాల్ పూర్ సమీపంలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో పక్క సమాచారం మేరకు ఎస్ఐ గిరి సిబ్బంది సహాయంతో మంగళవారం 11,360 గుట్కా పాకెట్లు, 28,620 రూపాయలు విలువ చేసే గుట్కా ను పట్టుకున్నారు. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం బోయిని శ్రీకాంత్ తండ్రి యాదప్ప పెద్దేముల్ గ్రామానికి చెందిన వ్యక్తి కర్ణాటక రాష్ట్రం కుంచారం గ్రామం నుంచి విక్రాయించి పెద్దేముల్ కు తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

## పి ఓ డబ్ల్యు మహాసభలను జయప్రదం చేయండి



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణరాష్ట్ర 7 వ మహాసభలను హైదరాబాదులో ఆగస్టు31న బహిరంగ సభ సెప్టెంబర్ 1. 2 తేదీలలో మహాసభల ను జయప్రదం చేయాలని కోరుతూ వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో గోడ పోస్టులను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క మాట్లాడుతూ పితృస్వామ్య ఆదిపత్యాన్ని వ్యతిరేకంగా. మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదాం. స్త్రీ. పురుష సమానత్వం కై సమరశీల పోరాటాలు నిర్వహిద్దాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొండ సాయమ్మ .రావుల వెంకటమ్మ పోలబోయిన అనసూయ. కన్నబోయిన లత. ఆత్మకూరు విజయ. కన్నెబోయిన సుజాత .జంగిలి సుజాత లక్కం కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ లో మెగా వైద్య శిబిరం




ఖానాపురం(గౌతమ్ న్యూస్): నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపురం వారి ఆధ్వర్యంలో ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక నర్సంపేట జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఐ. ప్రకాష్ ప్రారంభించడం జరిగింది.నర్సంపేట పట్టణంలో నూతనంగా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుచేసిన తర్వాత ప్రజలకు అందుబాటులో వైద్యం అందించాలానే సదుద్దేశంతో కళాశాల ప్రత్యేక వైద్యునిపుణుల సహాయంతో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీకు ఉన్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకొని తగిన సలహాలు వైద్యం తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అలాగే వర్షాకాలంలో వచ్చే వ్యాధులను వాంతులు విరేచనాలు, జ్వరాలు తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం డాక్టర్.పూనమ్ కుమారి ఝా, ప్రొఫెసర్, హెచ్ ఒ డి, ఎస్ పి ఎం ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట క్యాంపు ఇంచార్జి మాట్లాడుతూ గ్రామం లోని ప్రతి ఒక్కరూ ప్రత్యేక వైద్య నిపుణుల సేవలు వినియోగించుకోవాలన్నారు.అనంతరం డాక్టర్.ఎల్. మురళి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మత్తు పదార్దాలకు అలవాటు కాకూడదన్నారు. తదనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. ఎం. అరున్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాల్సిందిగా మరియు బయట తయారు చేసిన పదార్థాలను తీసుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రజలను కోరారు. అలాగే ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు విజయవంతం చేయాల్సిందిగా ప్రజలను కోరారు. ఈవైద్య ఆరోగ్య శిబిరంలో 212 మంది ప్రజలకు ఆరోగ్య సలహాలు, సూచనలు మరియు ప్రాథమిక చికిత్సలు అందించడం జరిగింది.మెడికల్ క్యాంపులో మొత్తం 212 మందిని పరీక్ష చేయగా జనరల్ ఓపి 74 మంది ఆర్తో 61 మంది నేత్రాలకు సంబంధించి 14 మంది ,గైనిక్ సంబంధించి 18 మంది, పీడియాట్రిక్ ఆరుగురు పిల్లలు ఈఎన్ టీ 5 గురు మంది జనరల్ సర్జరీ ఎనిమిది మంది



డెర్మటాలజీ 29 మందికి స్పెషలిస్టులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట లోని




ప్రత్యేక స్త్రీలవైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, జనరల్ ఫిజిషియన్, శస్త్రవైద్య నిపుణులు,పిల్లల వైద్య నిపుణులు,దంత వైద్య నిపుణులు - డాక్టర్ బి. బాలాజీ,ఎన్.పరశు రామ్, డాక్టర్. బి.గిరిధర్, డాక్టర్. రాజునాయక్ ,డాక్టర్.కె. శ్రవణ్ కుమార్ , డాక్టర్. ఎల్. అర్జున్ రెడ్డి , డాక్టర్.బి.పార్వతి ,డాక్టర్.సి హెచ్ జ్యోతి ,డాక్టర్. డి . వాసవి డాక్టర్. మట్ట భరత్ రెడ్డి, డాక్టర్.వెంకట్ యాదవ్ ,వి. రాజయ్య, బి.మహేందర్ రెడ్డి,తండ విజయ్ కుమార్, జయరాజు, లీలా, మార్త ,ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్.రాకేష్, డాక్టర్ సతీష్, డాక్టరు సునీత,ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి,హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి,హెల్త్ అసిస్టెంట్స్ రాంప్రసాద్ రెడ్డి,భాస్కర్,భద్రు,ఏఎన్ఎంలు విజయరాణి, రమ్య, రామ, భార్గవి,విజయ ఆశ కార్యకర్తలు ,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ అరుణ్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపురం.

# ముంబై తో సమానంగా గణేష్ ఉత్సవాలు..



**హైదరాబాద్, :** ముంబై తో సమానంగా గణేష్ ఉత్సవాలు హైదరాబాద్ లో నిర్వహణ జరుగుతుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాగా.. వినాయకచవితి సమీపిస్తుండటంతో నగరంలో వినాయక ప్రతిమలు విభిన్న రూపాల్లో అందంగా రూపుదిద్దుకుంటున్నాయి. దీంతో కొన్ని చోట్ల విగ్రహాల విక్రయాలూ జోరందుకున్నాయి. ఈనేపథ్యంలో.. గణేష్ ఉత్సవాలు ఏర్పాట్ల పై ఏంసిఆర్ హెచ్ ఆర్ డిలో మంత్రి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముంబై తో సమానంగా గణేష్ ఉత్సవాలు మనం జరుపుకుంటామన్నారు. ఏ ప్రభుత్వం ఉన్నా అన్ని ఏర్పాట్లు చేస్తాయన్నారు. ఇందుకు ప్రజల సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. ఇప్పటికే పోలీస్ కమిషనర్లు అన్ని రకాల సర్వే లు నిర్వహించారన్నారు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది మొదటి గణేష్ పండుగ అని తెలిపారు. అందరి సహకారంతో ఈ పండుగ ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఇక మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లానే ఈ సారి కూడా గణేష్ ఉత్సవ ప్రిపరేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణ లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇక్కడికి వచ్చిన కమిటీ సభ్యులకు ఎన్నో ఏళ్ల అనుభవం ఉందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కి సంభందిచిన ఈ గణేష్ ఉత్సవాలకు మీ సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని నిర్ణయించామన్నారు. పెద్దలు ఇచ్చే సూచనలు తీసుకుని గణేష్ ఉత్సవాలు జరిపించాలని అధికారులను కోరుతున్నామని తెలిపారు. హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఏర్పాట్లపై సమీక్ష ప్రారంభించామన్నారు. గణేష్ ఉత్సవాల బందోబస్తు ముంబై తో సమానంగానే ఉన్నామన్నారు. గత సంవత్సరం కూడా 50 వేలకు పైగానే విగ్రహాలు వెలిశాయన్నారు. గణేష్ ఉత్సవ బందోబస్తు చాలా పెద్దదే అని, GHMC, ఇతర వ్యవస్థలతో కో ఆర్డినేట్ చేసుకుని పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. నిమర్జనం సమయంలో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. క్రేన్ల ఏర్పాటు కూడా డిఫెక్ట్ లేని వాటిని సెలెక్ట్ చేసుకోవాలన్నారు. క్రేన్ కి ఆల్టర్నేట్ డెవర్లను కూడా అందుబాటులో ఉండేలా చూసుకుంటే..ఆలస్యం జరగకుండా నిమర్జనం జరుగుతుందని సీపీ తెలిపారు.

# 14 రాష్ట్రాలకు ఐఎండీ అలర్ట్.. భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడి..!





న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రుతు పవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ పలు రాష్ట్రాలకు వర్ష సూచనలు చేసింది. పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో గుజరాత్‌కు రెడ్ అలర్ట్ ప్రకటించింది. రాబోయే రెండు, మూడు రోజులు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొనింది. ఐఎండీ గుజరాత్‌ను 'ఫ్లాష్ ఫ్లడ్ రిస్క్' జోన్‌గా ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాగా, వర్షాల నేపథ్యంలో గుజరాత్‌లోని అన్ని ప్రాథమిక పాఠశాలలను ఇవాళ (మంగళవారం) మూసి వేస్తున్నట్లు విద్యా మంత్రి ప్రఫుల్ పన్షేరియా వెల్లడించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు గుజరాత్ రాష్ట్రంలో బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనేక లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. వర్షం కారణంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు ముగ్గురు వ్యక్తులు చనిపోగా. మరో ఏడుగురు తప్పిపోయారు. అయితే, ఇవాళ ఢిల్లీతో పాటు 14 రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాజస్థాన్‌లో గంటకు 60 కిలో మీటర్ల వేగంతో తుపాను వచ్చే ఛాన్స్ ఉందని ఐఎండీ తెలిపింది. గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్ రాష్ట్రాల్లో గంటకు 50 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొనింది. ఇక, సముద్రంలో అలలు ఎగసిపడే ఛాన్స్ ఉందని ఐఎండీ సూచనలు జారీ చేసింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. రానున్న 24 గంటల్లో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, గుజరాత్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, జార?ండ్, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, చండీగఢ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్, జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్, కర్ణాటకలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. అయితే, తెలంగాణలో వచ్చే ఆరు రోజులు కూడా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఏపీలో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

# రైతు రుణ మాఫీ పై యాప్ పని ప్రారంభించింది..



**హైదరాబాద్, :** రైతులు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని రైతుల రుణమాఫీ అందరికీ వర్తింప చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వామపక్షాలు అందరికీ రైతు రుణమాఫీ వర్తింప జేయాలని ధర్నా చేస్తుండగా అదే సందర్భంలో కలెక్టర్ కార్యాలయం నుంచి రివ్యూ చేసి బయటకు వచ్చారు. దీంతో మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని వామపక్షాలు అడ్డుకున్నారు. అయితే మంత్రి తుమ్మల నాగేశ్వరావు కారు దిగి వామపక్షాల వద్ద వచ్చి వారితో చర్చలు జరిపారు. తమ ప్రభుత్వం రైతు రుణమాఫీకి కట్టుబడి ఉందని తెలిపారు. ఎవరు ఇప్పుడు ఆందోళనలు ధర్నాలు చేయాల్సిన సమయం సందర్భము కాదని అన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించిన యాప్ పనిచేయటం మొదలుపెట్టిందని క్లారిటీ ఇచ్చారు. అందరికీ రుణమాఫీని అందజేస్తామని తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఇంటింటికి వచ్చి రైతు అప్పులు, రుణ మాఫీ పై సర్వే జరుగుతుందన్నారు. యాప్ లో అందరి వివరాలు వుంటాయని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా తమ ప్రభుత్వం తూ తూ మంత్రంగా రుణ మాఫీ చెయ్యమని తెలిపారు. పక్కాగా అర్హులైన రైతు లందరికి రుణమాఫీ జరుగుతుందని మంత్రి తెలిపారు.

# స్కూళ్ళలో ఇకపై తప్పనిసరిగా స్పోర్ట్స్ పీరియడ్

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




హైదరాబాద్(గౌతమ్ న్యూస్): ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో తప్పనిసరిగా ఒక స్పోర్ట్స్ పీరియడ్ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం.. ప్రపంచ స్థాయి క్రీడా పోటీల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం పెరిగేలా స్పోర్ట్స్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నా మన్నారు. హైదరాబాద్ లో ప్రసిద్ధ క్రీడా పోటీలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నిర్వహణ కోసం అవకాశం ఇవ్వాలని ఇటీవలే కేంద్ర క్రీడాశాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. క్రీడలకు నిధుల కొరత లేదని, అవసరాలకు తగిన విధంగా నిధులు కేటాయిస్తా మన్నారు. క్రీడల ద్వారా వచ్చే స్ఫూర్తి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుం దన్నారు..గత పాలకుల నుంచి వచ్చి న క్రీడా సముదాయాలను, ఆస్తులను మరమ్మతులు చేసి అభివృద్ధి చేయబో తున్నట్లు వెల్లడించారు.

# రేషన్ కార్డు కోసం ఎదురు చూసే వారికి సీఎం గుడ్ న్యూస్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. సెప్టెంబర్ 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిచబోతున్నట్లు వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం. సెప్టెంబర్ లో 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నామని ఇందు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. పూర్తి హెల్త్ ప్రొఫైల్ తో రాష్ట్రంలో ప్రతీ పౌరుడికి హెల్త్ కార్డులు ఇవ్వబోతున్నట్లు వివరించారు. కాగా రేషన్ కార్డులు ఆర్యోగ్య శ్రీ కార్డులను వేరు వేరుగా అందిచాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. రేషన్ కార్డులకు అర్హులను గుర్తించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం రేషన్ కార్డులకు హెల్త్ కార్డుల విషయంలో కీలక ఆదేశాలు జారీ చేశారు.

## ఉస్మానియా హాస్పిటల్ ను గోషామహల్ కు తరలిస్తాం: సీఎం

ఉస్మానియా హాస్పిటల్ ను గోషామహల్ కు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. గోషామహల్ లో నిర్మించాలని తలపెట్టిన కొత్త ఉస్మానియా ఆసుపత్రిపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఇందుకు సంబంధించి భూ బదలాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఆర్కిటెక్ట్స్ తో డిజైన్ లను రూపొందించాలని, వచ్చే యాభై ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్ లు సిద్ధం చేయాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. గోషామహల్ సిటీ పోలీస్ అకాడమీకి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలన్నారు. కాగా ఉస్మానియా ఆసుపత్రిని గోషామహల్ పోలీసు మైదానంలో భవనం నిర్మించనున్నట్లు ఈనెల మొదటి వారంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే సభలో సీఎం ప్రకటన చేశారు.

# చిత్తశుద్ధి ఎంత?



'మహిళల భద్రత ఎంతో ముఖ్యమైనది. మహిళలపై నేరాలు క్షమించరానివని ప్రతి రాష్ట్రానికి చెబుతున్నా. నేరస్థులు ఎవ్వరైనా సరే.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. మహిళలపై నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టాలను మరింత పటిష్ఠ పరుస్తున్నాం' ఇవి సాక్షాత్తు మన ప్రధానమంత్రి మోడీ చెప్పిన మాటలు. మహారాష్ట్రలోని లఖ్పతి దీదీ కార్యక్ర మంలో ప్రధానమంత్రిపై వ్యాఖ్యలు చేస్తున్న తరుణంలోనే గూగుల్ సెర్చ్ ఇంజిన్లో ప్రపంచంలో మహిళలకు అత్యంత ప్రమాదకరమైన దేశాలు ఇవిగో అంటూ ఒక జాబితా చెక్కర్లు కొట్టింది. ఆ జాబితాలో భారత్ రెండో స్థానంలో ఉంటడం ఆందోళన కలిగిస్తోంది. కోల్కతా దారుణ లైంగికదాడి ఘటనో లేదంటే.. ఇటీవల కాలంలో మహిళలపై పెరిగిపోతున్న అఘాయిత్యాల వల్లనో స్పష్టమైన కారణం తెలీదు కానీ, ప్రధాని మాట్లాడుతున్న తరుణంలోనే ఇది జరగడం విశేషం. అయితే ప్రధాని వ్యాఖ్యలు ఆహ్వా నించదగినవే గానీ, ఆచరణలో వారి ప్రభుత్వ తీరుపై పలు ప్రశ్నలు తలెత్తుతుండటం గమ నార్హం. ఉన్నావో లైంగికదాడి నిందితుల విషయంలో గానీ, బిల్కిస్ బానో ఘటనకు సంబంధించిన నిందితులకు గానీ జైలు నుంచి ఘనస్వాగతం పలికి బయటకు తీసుకు వచ్చిందెవరు? అలాంటి వారిపై తీసుకున్న చర్యలేమిటి? ఇప్పటికీ రావణకాష్టంలా మండుతున్న మణిపూర్ దురాగతంలో వెలుగు చూసిన దారుణాలెన్ని? వాటిలో ఎన్నింటిపై మీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది? మీపార్టీ ఎంపీ మాపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు మహాప్రభో కాపాడండన్న మహిళా మల్లయోధులకు వీరు చేసిన న్యాయమేమిటి? ఇలాంటి ప్రశ్నలు ప్రధాని మాటల్లోని చిత్తశుద్ధిని ఎత్తి చూపుతున్నాయి. సంఘటన ఏదైనా నిందితులను కాపాడటానికి పాలకులే ప్రయత్నించడం అత్యంత హేయం. పైగా డ్రెస్సింగ్ విధానమే ఈ దాడులకు కారణమనే ప్రవచనాలు వింటున్నాం. చూస్తున్నాం. ఇటువంటి నేపథ్యంలో మహిళల భద్రత గురించి ప్రధాని మాటలు కేవలం కంటితుడుపు చర్య అనే అభిప్రాయాలు సర్వసాధారణం. సమాజంలో తలెత్తుతున్న కొన్ని సహించలేని ఘటనలు ఆవేదన కలిగిస్తాయి. చట్టాలెన్నున్నా ఆగకుండా సాగుతున్న ఆకృత్యాలపై ఏమీ చేయలేమా అన్న ఆక్రోశం రగిలిస్తాయి. ప్రకటనలు, ప్రచారార్భాటాలు తప్ప అఘాయిత్యాలపై పాలకులు ఏనాడూ నోరు మెదపడం లేదు. లేకపోతే నెలల చిన్నారులపై సైతం మృగాళ్ల అఘాయిత్యాలు ఎందుకు జరుగుతు న్నాయి? 'ఈ దుశ్శాసన పర్వానికి ముగింపు ఎప్పుడు? పైగా అన్యాయం జరిగిందని గొంతెత్తి అరుస్తున్నా స్పందించని నేలపైన న్యాయం ఊసెత్తటమే అన్యాయమై పోతున్నది. దుష్ట సంస్కృతీ వారసత్వం నేటికీ సమాజాన కొనసాగుతూనే ఉన్నది. నాడు 'భారతా'న ఒక్క దుశ్శాసనుడే ఉన్నాడు. నేడు వీధికొక్కడు కనపడుతున్నాడు. ఆధిపత్య పర్వంలో విహరిస్తున్నారు. 'బేటీ పడావ్ బేటీ బచావ్' నినాదం నేడు దేశపు నడి వీధిలో అణచివేయబడి హాహాకారాలు చేస్తున్నది. స్త్రీలను శక్తులుగా కొలిచే దేశం మనదని గొప్పలు చెప్పుకునే సాంస్కృతిక ప్రచార పటాటోపంలో 'నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి' అని నొక్కి వక్కాణిస్తున్న తీరుకు కించిత్ విచారమూ ప్రకటించము. పాలకులే ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాల పేరుతో స్త్రీని సొంతఆస్తిగా, బానిసగా చూస్తోంటే%ొ% ఈ దుష్టత్వానికి అంతమెప్పుడు! లైంగికదాడి కేసులో శిక్ష అనుభవిస్తున్న డేరా బాబాకు హర్యానాలో ఎన్నికల వేళ పదేపదే పెరోల్ ఇస్తూ పోతుంటాం. గత నాలు గేండ్లలో ఆయన 234రోజులు జైలు బయటే ఉన్నారు. మైనర్ బాలిక లైంగికదాడి కేసులో జీవిత ఖైదులో ఉన్న మరో బాబా ఆశా రామ్ బాపూను ఆయుర్వేద చికిత్సకై తాజాగా బయటకు వదులుతాం. అన్ని వ్యవస్థలనూ నీరుగార్చి, అధికారం సహా అనేక బలహీనతలతో పాలకులు చేసే ఈ పాపాలన్నీ బాధి తులకు శాపాలు కాక మరేమవుతాయి? ఇంత జరుగుతున్నా స్పందించని మన ప్రధాని 'మహిళలపై దాడులకు పాల్పడిన వారిని వదిలిపెట్టం' అని ఢంకా బజాయించి మరీ చెబు తున్నారు. మాట్లాడే మాటలకు, చేతలకూ ఉన్న వ్యత్యాసం అనేకసార్లు తెటతెల్లం అవుతూనే ఉంది. నీతులు, ధర్మాలు వల్లించేవారి నిజస్వరూపమేమిటో బయటపెడుతూనే ఉంది. 2012 నాటి 'నిర్భయ' ఘటన తర్వాత కఠినచట్టాలు చేసినా పరిస్థితులు మారలేదంటే లోపం ఎక్కడున్నట్టు? వావి వరుసలు లేవు, వయసులో చిన్నాపెద్దా విచక్షణ లేదు. చట్టం పట్ల భయభక్తులు అసలే లేవు. ఇలా ఉచ్చం నీచం మరిచి, చివ రకు చిన్నారులపైనా మనుషులు మృగాలుగా మారడానికి దారి తీస్తున్న సాంఘిక, మానసిక పరిస్థితుల్ని లోతుగా అధ్య యనం చేయా ల్సిన అవసరం ఉంది. మన వెనకాలే ఊడలు దిగుతున్న ఈ వికృత ధోర ణిని పెంచి పోషిస్తున్న మన వినోద, వినిమయ సంస్కృతులు, వైయక్తిక ప్రవర్తనల్ని సమీక్షించుకోవాల్సి ఉంది. ఈ భూతాన్ని ఆపేదెలా అని సత్వరమే ఆలోచించాల్సి ఉంది.



## గోధుమ చపాతీతో జీర్ణ సమస్యలా?
## పోషకాల చిరుధాన్యాలతో రోటీలు చేసేయండి.. బలే రుచి!



రోజువారీ భోజనంలో అన్నంతో పాటు రొట్టెలు తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. రొట్టె అంటే ప్రాథమికంగా గోధుమ పిండితో చేసిన రొట్టె అనే అందరూ అనుకుంటారు. కానీ చాలా మందికి గోధుమ రొట్టె తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. గొంతు-ఛాతీ చికాకు, గొంతు సమస్యలు కూడా కనిపిస్తుంటాయి. గోధుమలలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణం కావడం కష్టం. అదనంగా గోధుమలలో ఉండే గ్లూటెన్ చాలా మందికి సహించదు. ఇలాంటి రొట్టె తింటే జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. గోధుమలకు బదులుగా తృణధాన్యాలతో చేసిన రొట్టె తినవచ్చు. వోట్స్, మిల్లెట్, బార్లీ పిండితో తయారు చేసిన రొట్టెలు తినవచ్చు. ఈ రొట్టెలు తినడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. పోషకాల లోపం తలెత్తదు. గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా శెనగపిండి కూడా వినియోగించవచ్చు. బరువు నియంత్రణతో పాటు, మొత్తం ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. అలాగే గోధుమ పిండికి బదులుగా జొన్నలతో చేసిన పిండితో రొట్టెలు తయారు చేసుకోవచ్చు. సులభంగా జీర్ణమయ్యే ఈ ఆహారంలో ప్రొటీన్లు, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మిల్లెట్‌తో చేసిన పిండి రొట్టె కూడా ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఐరన్, మెగ్నీషియం, వివిధ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

## సులువుగా బరువు తగ్గాలనుకుంటున్నారా
## అయితే ఈ ఒక్క సూపర్ డ్రింక్ తాగితే సరి..



బరువు తగ్గడం అంత తేలికైన పని కాదు. చాలా మందికి ఇది 'మిషన్ అసాధ్యం' లాంటిది. ఆరోగ్యకరమైన జీవనశైలితోపాటు జిమ్‌లో చెమటలు పట్టించడం, కఠినమైన డైట్ ఫాలో అయితే గానీ కోరుకున్న శరీరాకృతి సొంతం కాదు. డైట్, ఎక్సర్ సైజ్‌ల వల్ల బరువు తగ్గుతారని నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు. దానితో పాటు 7 గంటల నిద్ర కూడా అవసరం. అలాగే ఒత్తిడిని తగ్గించడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం వంటి ఆరోగ్యవంతమైన జీవనం అవసరం. వీటన్నింటితోపాటు ప్రతిరోజూ ఒక గ్లాసు ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగితే బరువు ఇట్టే తగ్గిపోవచ్చు. ఎండుద్రాక్షను సూపర్‌ఫుడ్‌గా చెప్పవచ్చు. ఎముకలను బలోపేతం చేయడం నుంచి రక్తపోటును తగ్గించడం, ఊపిరితిత్తులను నిర్విషీకరణ చేయడం, జీవక్రియను పెంచడం వరకు ఈ డ్రై ఫ్రూట్ బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగినప్పుడల్లా, అది మీ బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. అయితే ఎండుద్రాక్షను మాత్రమే తింటే సరిపోదు. వీటిని నీళ్లలో నానబెట్టిన తర్వాత తినాలి. ఎండు ద్రాక్షలో పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇది పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా అతిగా తినడం మానేస్తారు. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు కూడా తీపి పదార్థాలు తినాలనే కోరికను నివారిస్తుంది. ఎండుద్రాక్షలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి శక్తిని అందించడంలో సహాయపడతాయి. మరోవైపు ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది శరీరానికి అవసరమైన ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను కూడా అందిస్తుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీవక్రియ రేటును పెంచుతుంది.

### ఎండుద్రాక్ష నీటిని ఎలా తయారు చేయాలంటే..


ఒక పాన్‌లో 2 కప్పుల నీటిని మరిగించాలి. గ్యాస్‌ను ఆపివేసి ఆ నీరు గది ఉష్ణోగ్రతకు వచ్చే వరకు వేచి ఉండాలి. తర్వాత అందులో 1 కప్పు ఎండుద్రాక్షను నానబెట్టాలి. ఎండుద్రాక్షను కనీసం 8 గంటలపాటు నీటిలో నానబెట్టాలి. తర్వాత ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని మైక్రోవేవ్‌లో మళ్లీ వేడి చేయాలి. వీటిని రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం నిద్రలేచి ఈ ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగాలి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని రోజు ప్రారంభంలో తాగడం వల్ల బరువు సులభంగా తగ్గుతుంది.

## అమృతం కన్నా ఎక్కువ ఈ నీరు..
## డైలీ ఓ గ్లాసు తాగితే ఆ సమస్యలన్న మాటే ఉండదు..



అసలే ఎండాకాలం.. దీంతో శరీరంలోని పోషకాలు క్రమంగా తగ్గుతుంటాయి. అందుకే.. ఎల్లప్పుడూ హైడ్రేట్‌గా ఉండటం ముఖ్యం.. అందుకే.. అమృతం లాంటి బార్లీ నీటిని ఎల్లప్పుడూ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బార్లీ నీరు మన శరీరానికి అమృతం లాంటిది. ఇది చాలా పోషకమైన పానీయం.. దీనిలోని గుణాలు, పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అందుకే.. బార్లీ నీటిని క్రమంతప్పకుండా తీసుకోవాలి.. ముఖ్యంగా ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయి. రోజూ తాగలేకపోతే కనీసం వారానికి మూడు సార్లు అయినా తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. రక్తనాళాల్లో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి బార్లీ నీరు గొప్ప మార్గం. రక్తంలో నిల్వ ఉన్న కొవ్వు వేగంగా కరిగిపోవడం ప్రారంభమవుతుంది. బార్లీలో బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది.. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అందుకే బరువు తగ్గాలనుకున్న వారు క్రమం తప్పకుండా ఈ నీటిని తాగాలి. బార్లీ నీరు ఎముకలలోని యూరిక్ యాసిడ్ స్ఫటికాలను విచ్ఛిన్నం చేస్తుంది. కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులను తగ్గిస్తుంది. బార్లీలో ఫైబర్, జీర్ణక్రియకు ఉపయోగపడే ఇతర ముఖ్యమైన పోషకాలు అధికంగా ఉంటాయి. సాంప్రదాయకంగా, బార్లీ నీటిని గ్యాస్ట్రోఎంటెరిటిస్, వేడి అలసట, ఇతర కడుపు సంబంధిత సమస్యలకు ఇంటి నివారణగా ఉపయోగిస్తారు. బార్లీ నీరు దాని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ లక్షణాల కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారంగా మారుతుంది. బార్లీ నీటిని సిద్ధం చేయడానికి ఒక టేబుల్ స్పూన్ బార్లీని లేదా బార్లీ గింజల పొడిని రెండు గ్లాసుల నీటిలో వేసి మరిగించండి.. రుచి కోసం కావాలంటే ఉప్పు కూడా జోడించుకోండి.. మరిగించిన అనంతరం చల్లారిన తర్వాత ఫిల్టర్ చేయండి. దీనిలో నిమ్మరసం, తేనె లేదా యాలకుల పొడితో కలిపి తాగవచ్చు. అలాకాకుండా ఫిల్టర్ లేకుండా కూడా తాగొచ్చు.. వాటి గింజలను నమిలి తినొచ్చు..

## దానిమ్మ ఆరోగ్యానికి మంచిదే..
## కానీ వీరికి మాత్రం విషంతో సమానం! బీ కేర్ ఫుల్..



పిల్లలైనా, వృద్ధులైనా, పేషెంట్లైనా దానిమ్మ ఎంతో మేలు చేస్తుంది. రోజూ గుప్పెడు ఎర్రటి దానిమ్మ గింజలు తింటే రక్తహీనత సమస్య నుంచి బలహీనత వరకు ఎన్నో రకాల రుగ్మతలు తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. కానీ, అందరూ దానిమ్మ గింజలు తినకూడదు. రక్తహీనత సమస్య నివారణలో దానిమ్మ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. కానీ ఈ సమస్య ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ ఈ పండును తినకూడదు. ముఖ్యంగా ఈ కింది ఆరోగ్య సమస్యలున్నవారు దానిమ్మ తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలకు బదులుగా హాని కలుగుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రక్తపోటు తక్కువగా ఉన్నవారు దానిమ్మ తినకూడదు. దానిమ్మ సాధారణంగా చల్లని పండ్లు. తక్కువ రక్తపోటు ఉన్నవారు దానిమ్మ తినడం వల్ల రక్త ప్రసరణ మందగించవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా ఎండు దానిమ్మ తినకూడదు. దానిమ్మ తీపి పండు. దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అందుకే మధుమేహ వ్యాధిగ్రస్తులు దానిమ్మకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఎలర్జీ సమస్యలు ఉన్నవారు కూడా దానిమ్మ విత్తనాలకు దూరంగా ఉండాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇలాంటి వారు దానిమ్మ తినడం వల్ల అలర్జీ సమస్యలు మరింత పెరుగుతాయి. కానీ అది అందరికీ వర్తించకపోవచ్చు. ఖాళీ కడుపుతో దానిమ్మ తినకూడదు. దానిమ్మ విత్తనాలు లేదా దానిమ్మ జ్యూస్ ఖాళీ కడుపుతో తినడం వల్ల అసిడిటీతో పాటు వివిధ శారీరక సమస్యలు తలెత్తుతాయి.

# ఆస్తమా అంటే ఏమిటి? ఇది ఎందుకు వస్తుంది
# దీనిని పూర్తిగా నివారించలేమా



ఆస్తమా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన శ్వాసకోశ సమస్య. భారతదేశంలో కూడా ఈ వ్యాధి కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. ఆస్తమా ఒక ప్రమాదకరమైన వ్యాధి. సకాలంలో నియంత్రించకపోతే మరణానికి కూడా దారి తీస్తుంది. చాలా సందర్భాలలో ప్రజలు ఈ వ్యాధి లక్షణాలను గుర్తించరు. ప్రజలు దీనిని సాధారణ దగ్గు లేదా శ్వాస సమస్యగా విస్మరిస్తారు. దీని కారణంగా ఈ వ్యాధి నిరంతరం పెరుగుతోంది. సమస్య తీవ్రంగా మారినప్పుడు, రోగులు చికిత్స కోసం వైద్యుని వద్దకు వెళతారు. కానీ ఆస్తమా అనేది శాశ్వత నివారణ కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ వ్యాధిని మాత్రమే నియంత్రించవచ్చు. ఈ వ్యాధి వచ్చిన తర్వాత అది ఎప్పటికీ తగ్గదు.

### ఆస్తమా అంటే ఏమిటి ఎందుకు వస్తుంది

అయితే అస్తమా అంటే ఏమిటి ఇది రావడానికి కారణాలు ఏమిటి? అలాగే శాశ్వత నివారణ ఎందుకు సాధ్యకాదో నిపుణుల ద్వారా తెలుసుకుందాం. ఆస్తమా అనేది ఊపిరితిత్తుల వ్యాధి అని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇనిస్టిట్యూట్‌లోని పెనాలజీ విభాగంలోని అనిమేష్ ఆర్య అన్నారు. ఇందులో శ్వాసనాళాలు వాపుకు గురై కుంచించుకుపోతాయి. దీని కారణంగా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. శ్వాసనాళంలో శ్లేష్మం రావడం ప్రారంభమవుతుంది. సమస్య కొనసాగితే, అది ప్రాణాంతకం కూడా కావచ్చు. ఆస్తమా ఏ వయసులోనైనా రావచ్చు. కానీ పిల్లలు, వృద్ధులు ఎక్కువగా బాధితులగా మారుతారు. దేశంలో ఆస్తమా కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. పెరుగుతున్న కాలుష్యమే ఈ వ్యాధి కేసులు పెరగడానికి ప్రధాన కారణం.

### లక్షణాలు ఏమిటి?

**శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది**

**ఛాతీలో బిగుతుగా ఉన్న భావన**

**కఫంతో కూడిన దగ్గు**

**నిద్రలో ఛాతీలో గురక**

### ఈ వ్యాధికి కారణం ఏమిటి

ధర్మశిల నారాయణ్ హాస్పిటల్‌లోని పల్మోనాలజీ అండ్ స్లీప్ మెడిసిన్ విభాగంలోని డాక్టర్ నవనీత్ సూద్ పలు విషయాలను వెల్లడించారు. ఆస్తమాకు అనేక కారణాలు ఉన్నాయి. కాలుష్యం, అధిక ధూమపానం, ఏదైనా రకమైన శ్వాసకోశ సంక్రమణకు గురికావడం వల్ల ఈ వ్యాధి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఈ వ్యాధి జన్యుపరమైన కారణాల వల్ల కూడా వస్తుంది. అంటే మీ కుటుంబంలో ఎవరైనా ఇంతకు ముందు ఈ వ్యాధితో బాధపడి ఉంటే,



మీరు కూడా దీని బారిన పడే అవకాశం ఉంది.

### ఆస్తమాకు శాశ్వత చికిత్స ఎందుకు లేదు

పల్మోనాలజీ, స్లీప్ మెడిసిన్ విభాగంలో నారాయణ్ హాస్పిటల్, గురుగ్రామ్ డా.శ్వేతా బన్సాల్ మాట్లాడుతూ.. ఆస్తమాను పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. దానిని నియంత్రించడం మాత్రమే సాధ్యమవుతుందని వివరించారు. జన్యుపరమైన, పర్యావరణ కారణాల వల్ల ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదు. ఆస్తమాను పూర్తిగా నయం చేసే వైద్య చికిత్స లేదు. ఒక వ్యక్తిలో ఆస్తమా దాడి అతని రోగనిరోధక వ్యవస్థ వల్ల కూడా వస్తుంది. ఈ రకమైన సమస్యకు శాశ్వత చికిత్స కష్టం అవుతుంది. అందుకే ఆస్తమాకు మందు లేదు. అయితే ఇది ఆందోళన చెందాల్సిన విషయం కాదు. మంచి జీవనశైలి, మంచి ఆహారం, ఇన్‌హేలర్ వాడకం ద్వారా ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు.

### ఆస్తమాను ఎలా నివారించాలి


ఈ వ్యాధి నివారణ కూడా ముఖ్యం. దీని కోసం, మీరు మీ చుట్టూ పరిశుభ్రతను కాపాడుకోవాలి. దుమ్ము, బురద, పొగ నుండి రక్షణ చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా యోగా చేయండి. ఎక్కువ నూనె తీసుకోవడం మానుకోండి. ధూమపానం చేయవద్దు. మురికి ప్రదేశాలలో బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించండి.

### పూర్తి చికిత్స అవసరం

ఆస్తమాకు శాశ్వత నివారణ లేదని, అయితే తప్పనిసరిగా మందుల కోర్సు పూర్తి చేయాలని ఢిల్లీలోని జీటీబీ హాస్పిటల్ డాక్టర్ అంకిత్‌కుమార్ చెప్పారు. ఈ వ్యాధి సంభవించినట్లయితే మందుల విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. క్రమం తప్పకుండా వేసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని సందర్భాల్లో ప్రజలు ఆస్తమాను నియంత్రించడానికి మందులు తీసుకుంటారు. కానీ కొంత ఉపశమనం పొందిన తర్వాత చికిత్సను ఆపివేస్తారు. ఎందుకంటే ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదు. అటువంటి పరిస్థితిలో ఆస్తమా దాడి మళ్లీ సంభవిస్తుంది. వ్యాధిని నియంత్రించడానికి ప్రజలు మందుల కోర్సును మధ్యలోనే వదిలివేయవద్దని సూచించారు.

# చెడు కొలెస్ట్రాల్‌ను తరిమికొట్టాలా
## ప్రతిరోజూ ఉదయం ఈ ఆకును నమలండి.. గుండె ఆరోగ్యంగా..

మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి గుండె. ఇది ఆరోగ్యంగా ఉండాలంటే కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. అధిక కొలెస్ట్రాల్ హార్ట్ బ్లాక్‌కు దారి తీస్తుంది. దీంతో ప్రాణాంతకంగా మారుతుంది. మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్ ఉన్నాయి - మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ అధిక స్థాయిలో ఉండటం వల్ల ఆరోగ్యంలో పెద్దగా మార్పు ఉండదు. కానీ చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే, గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. సాధారణంగా నెయ్యి, వెన్న, చీజ్‌తో సహా నట్స్, ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. నిర్దిష్ట వయస్సు తర్వాత ఈ








ఆహారాల వినియోగాన్ని నియంత్రించడం చాలా ముఖ్యం. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి మసాలా ఆహారాన్ని నివారించడం ఎంత ముఖ్యమో, వివిధ సాధారణ ఆహారాలు, ఆయుర్వేద మందుల ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం సాధ్యమవుతుంది. వంటలో ప్రత్యేక రుచిని తీసుకురావడానికి చాలా మంది కరివేపాకును ఉపయోగిస్తారు. ఇది వంటకు రుచిని జోడించడమే కాదు, కరివేపాకు ఆయుర్వేద ఔషధంగా సాటిలేనిది.

దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. కరివేపాకులో కాల్షియం, ఫైబర్, ఐరన్,



యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని సహజంగా తగ్గించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణులు ప్రతిరోజూ ఉదయం 7-8 కరివేపాకులను నమలాలని సిఫార్సు చేస్తారు. వండడం లేదా జ్యూస్ చేయడం కాదు. అప్పుడు ఒక గ్లాసు నీరు తాగాలి. చెడు కొలెస్ట్రాల్ స్థాయి క్రమంగా తగ్గుతుంది. కరివేపాకులో



క్యాల్షియం, ఫైబర్, ఐరన్ పుష్కలంగా ఉన్నందున అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ ఉదయాన్నే కరివేపాకును నమలడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరిగి జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

# కొత్తిమీర గింజలను రాత్రంతా నీళ్లలో నానబెట్టి..
# ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే..!

వంటగదిలో ఉండే వివిధ పదార్థాలతో పలు వ్యాధులకు ఉపశమనం పొందవచ్చు. ఉదాహరణకు పసుపు, జీలకర్ర, కొత్తిమీర వంటివి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక్కో మసాలా దినుసులకు ఒక్కో రకమైన ఔషధ గుణాలు ఉంటాయి. వీటిని వండి తిన్నా లేదా పచ్చిగా తిన్నా.. ఏ రూపంలో తీసుకున్న ప్రయోజనకరమే. విపరీతమైన వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకు కొత్తిమీర ఎంతో ఉపయోగపడుతుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అందుకే వేసవిలో కొత్తిమీర నానబెట్టిన నీటిని







తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగినా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీర్ణ సమస్యలకు కొత్తిమీర బాగా ఉపయోగపడుతుంది. కొత్తిమీర గింజల్లో నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. ఫలితంగా జీర్ణశక్తి పెరుగుతుంది. కొత్తిమీర గింజలు పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ పోషకాలతో నిండి ఉంటాయి. కొత్తిమీర గింజల్లో విటమిన్ ఎ, సి, కె ఉంటాయి. కొత్తిమీర విత్తనాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి,



జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. కొత్తిమీర గింజల్లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి ప్రతిరోజూ కొత్తిమీర గింజల నీటిని తాగడం వలన వివిధ రకాల ఫ్లూ, అలెర్జీలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందవచ్చు. కొత్తిమీర గింజలు శరీరంలోని హానికరమైన టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. కాబట్టి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగడం వల్ల శరీరంలోని హానికరమైన టాక్సిన్స్ తొలగిపోతాయి. శరీరం డిటాక్సిఫై అవుతుంది. చాలా మంది తరచుగా యూరినరీ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడుతుంటారు. కొత్తిమీర గింజలు ఇలాంటి వారికి బాగా ఉపయోగపడతాయి. యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కొత్తిమీర గింజల నీటిని రోజూ తీసుకోవడం వల్ల నివారించవచ్చు. కొత్తిమీర గింజల డ్రింక్ ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా 1 టీస్పూన్ కొత్తిమీర గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని తాగాలి. రుచి కోసం కొంచెం చక్కెర లేదా తేనె చేర్చుకోవచ్చు.